


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 74 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | శుక్రవారం 14 మార్చి 2025 | వెల : 2-00


## నెల్లూరు జిల్లా.. ఏఎన్ఎం ప్రమోషన్ల జాబితాలో


# గందరగోళం

ఉద్యోగమైనా..ప్రమోషన్ అయినా నోటిఫికేషన్ ఏదైనా.. లబ్ధిదారుల ఎంపికలో నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ చేతివాటం మాత్రం మారడం లేదన్నది ప్రధాన ఆరోపణ. జిల్లాలో ఉద్యోగాలకు సంబంధించి ఎలాంటి నోటిఫికేషన్ విడుదలైనా జాబితాలు ప్రకటించిన ప్రతిసారి ఆయా జాబితాలపై అనుమానాలంటూ దుమారం రేగటం పరిపాటిగా మారింది. అదేవిధంగా తాజాగా విడుదల చేసిన సచివాలయ ఏఎన్ఎం గ్రేడ్ 3కి సంబంధించిన ప్రభువైన జాబితాపై కూడా గందరగోళ పరిస్థితిలు నెలకొన్నాయి.

- వైద్య శాఖ సిబ్బందిపై అనుమానాలు
- రిజర్వేషన్లు కోల్పోయామంటున్న ఉద్యోగులు
- జాబితాను పునః పరిశీలన చేయాలని డిమాండ్

నెల్లూరు (వైద్యం) స్వర్ణసాగరం, మార్చి 14:

సచివాలయ ఉద్యోగులకు ఆయా శాఖల పరిధిలోని ప్రమోషన్ ఛానల్ ఆధారంగా ప్రభుత్వం పదోన్నతులు కల్పిస్తోంది. అందులో భాగంగానే గతం మూడు నెలల క్రితం గ్రామ వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న ఏఎన్ఎం గ్రేడ్ 3 ఉద్యోగులకు ఎం పి హెచ్ డబ్ల్యు ఎఫ్ గ్రేడ్ 2గా ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీంతో ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలో పనిచేస్తున్న 813 మంది సచివాలయ ఏఎన్ఎంలలో 289 మందికి ప్రమోషన్లు ఇచ్చేందుకు రెండుసార్లు మెరిట్ జాబితాను వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించింది. చివరగా గత శనివారం 813 మందిలో 289 మందికి ప్రమోషన్లు కల్పిస్తున్నట్లు చివరి జాబితాను విడుదల చేసింది. అయితే ఆ జాబితాలో వైద్య ఆరోగ్యశాఖ చేతివాటం ప్రదర్శించినట్లు, ఆ జాబితా పై అనేక అనుమానాలు ఉన్నాయని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా రిజర్వేషన్ కోటాలో తీవ్ర అవకతవకలు జరిగినట్లు వారు గుర్తించామన్నారు. ఎస్సీ రిజర్వేషన్ కోటాకు సంబంధించిన రోస్టర్ పాయింట్ వద్ద ఓసి, బిసి ఇలాంటి ఇతర కులాలకు కేటాయించడం పై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇక దివ్యాంగుల రిజర్వేషన్ కోటాలో పూర్తిగా అన్యాయం జరిగిందని 4% రిజర్వేషన్ ప్రకారం దివ్యాంగుల కోటాలో 8 మందికి పదోన్నతి అవకాశం కల్పించాల్సి ఉండగా జాబితాలో ఇద్దరికి మాత్రమే చోటు కల్పించి మిగిలిన 6 జనరల్ కోటాకు బదలాయించడం పట్ల తీవ్ర అన్యాయం జరిగిందని చెబుతున్నారు. ఈ విషయంపై వారు వైద్య ఆరోగ్య సిబ్బందిని ప్రశ్నించగా ఈ జాబితాకు సంబంధించిన రోస్టర్ విధానాన్ని సంబంధం లేని విద్యాశాఖ ద్వారా ఎంపిక చేసినట్లు చెప్పడం, అందులో ఇప్పటికే జిల్లాలో ఎంపీహెచ్డబ్ల్యుఎఫ్ గా పనిచేస్తున్న 200 మందికి కూడా ఈ జీవోలో రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఇది సచివాలయ ఏఎన్ఎంలకు సంబంధించిన జీవో అయినప్పటికీ ఇప్పటికే పని చేస్తున్న వారికి ఈ జీవో ఎలా వర్తిస్తుంది అన్నది అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. ఒకవేళ వారు చెప్పిన ప్రకారమే ఇప్పటికే పని చేస్తున్న వారికీ కూడా ఈ జాబితాలో అవకాశం కల్పించినట్లయితే వారిలో ఎంతమందికి ఈ జీవో ద్వారా రిజర్వేషన్లు కేటాయించబడ్డాయన్న వివరాల జాబితాను ప్రకటించలేదు. మొదటిసారి ప్రకటించిన మెరిట్ జాబితాలో లేని వారి పేర్లు, ప్రమోషన్ జాబితాలో ఎందుకు వచ్చాయన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీంతో పాతవారితో కలిపి మొత్తం ఈ జీవో ప్రకారం రిజర్వేషన్లు పొందిన వారి జాబితా మొత్తాన్ని, వారి ర్యాంకులు రోస్టర్ పాయింట్లు తో ప్రకటించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ జాబితాలో వ్యక్తమవుతున్న అనుమానాలను పునః పరిశీలన చేసేంతవరకు కౌన్సిలింగ్ వాయిదా వేయాలి వారు కోరుతున్నారు.



## విద్యుత్ సంస్కరణలు

# తీసుకొచ్చింది టీడీపీనే

- కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి
- గతంలో కరెంటు కోతల సమయంలో రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించా
- రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నా
- విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారు

స్వర్ణసాగరం అమరావతి

ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని లెక్కిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ శాసనసభలో విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలో కరెంటు కోతల సమయంలో రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించానని.. రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నామని - మిగతా3లో



## మావోయిస్టుల

# లొంగుబాటు

- 17 మంది మావోయిస్టులు లొంగుబాటు
- గంగుళూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున లొంగిపోయిన మావోయిస్టులు
- లొంగిపోయిన వారికి పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి రూ. 25 వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతి

## అన్నిదారులు

# పిఠాపురం వైపే




- నేడే జనసేన ఆవిర్భావ సభ
- 1600 మంది పోలీసులతో భారీగా బందోబస్తు
- రాష్ట్రం నలు వైపుల నుంచి వచ్చే వారికి ప్రత్యేక ఏర్పాట్లు
- ఆహారం, మంచినీరు అందరికీ అందేలా చర్యలు
- సభా స్థలంలో 12 అంబులెన్సులు, మెడికల్ బృందాలు సిద్ధం
- మహిళలకు ప్రత్యేక గ్యాలరీలు, సౌకర్యాలు
- శుక్రవారం సాయంత్రం 3.30 గంటల నుంచి సభ మొదలు

స్వర్ణసాగరం కాకినాడ

పిఠాపురం జనసేన పార్టీకి ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు ఇచ్చింది. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం జయకేతనం సభకు కూడా పిఠాపురం వేదిక అయింది. ఈ సందర్భంగా పిఠాపురం ప్రజలకు నిండు మనసుతో కృతజ్ఞతలు చెప్పుకొందాం.. థాంక్యూ పిఠాపురం అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని న భూతో అన్న రీతిలో నిర్వహిస్తున్నామని, దీనికి పార్టీలోని ప్రతి ఒక్కరూ మమేకం కావాలని పిలుపునిచ్చారు. జనసిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం "జయ కేతనం" సభ ఏర్పాట్లను నాదెండ్ల మనోహర్ - మిగతా3లో



## 144 కోట్లు దాటిన

# భారత జనాభా

- మరో 77 ఏళ్లలో భారత జనాభా 2011 లెక్కల ప్రకారం రెట్టింపు
- పదేళ్లుగా ఇండియాలో శిశు మరణాలు బాగా తగ్గాయి
- 2011లో జరిపిన జనాభా లెక్కల ప్రకారం భారత జనాభా 121 కోట్లు.
- తాజాగా విడుదల చేసిన ఐక్యరాజ్యసమితి జనాభా నిధి




## చంద్రయాన్-4కి

# మార్గం సుగమం!

- విజయవంతంగా స్పాడెక్స్ శాటిలైట్స్‌ని అన్‌డాక్ చేసిన ఇస్రో!
- అంతరిక్షలో ఉపగ్రహాలను కలిపే ప్రక్రియను డాకింగ్‌గా పిలుస్తారు
- వాటిని మళ్లీ వేరే చేసే ప్రక్రియనే అన్‌డాకింగ్ అంటారు.
- ఇది ప్రతి భారతీయుడికి సంతోషకరమైన విషయం

## విశాఖ ఉక్కు పరిశ్రమను

# సెయిల్‌లో విలీనం చేయాలి



- ఈ నెల 14న చేపట్టనున్న నిరసనలకు సీపీఐ మద్దతు ఇవ్వాలి
- పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

స్వర్ణసాగరం అమరావతి

విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం ఫ్యాక్టరీకి సొంతంగా గనులు కేటాయించి, సెయిల్ విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసనలకు సీపీఐ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రకటించారు. ఈ మేరకు నిసన కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ శ్రేణులకు - మిగతా3లో

# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన..

- గవర్నర్‌కు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు
- అన్ని పనులు తెలుగుదేశం వారికే చేయాలి
- వైఎస్సార్‌సీపీ వారికి ఏ పనీ చేయకూడదు
- అలా చేస్తే పాముకు పాలుపోసినట్లేనంటూ చేసిన తీవ్ర వ్యాఖ్యలను గవర్నర్ దృష్టికి తీసుకువచ్చాం
- రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన సాగుతున్న నేపథ్యంలో తక్షణం గవర్నర్ జోక్యం చేసుకోవాలి



స్వర్ణసాగరం విజయవాడ

రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలపై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను వైఎస్సార్‌సీపీ ప్రతినిధి బృందం రాజ్‌భవన్‌లో కలిసి వినతిపత్రం సమర్పించింది. రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన సాగుతున్న నేపథ్యంలో తక్షణం గవర్నర్ జోక్యం చేసుకోవాలని కోరింది. అనంతరం రాజ్‌భవన్ బయట పలువురు మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. ఇటీవల గంగాధర నెల్లూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ అన్ని పనులు తెలుగుదేశం వారికే చేయాలి.. వైఎస్సార్‌సీపీ వారికి ఏ పనీ చేయకూడదు.. అలా చేస్తే పాముకు - మిగతా3లో

# దేశం కాలుష్యానికి కేరాఫ్‌గా మారుతోందా..

**న్యూఢిల్లీ :** దేశంలో గాలి నాణ్యత వేగంగా పడిపోతుందా అంటే పర్యావరణ నివేదికలు అదే చెబుతున్నాయి. రోజు రోజుకూ దేశంలో కాలుష్య తీవ్రత పెరుగుతోంది. గాలి నాణ్యత పడిపతోంది. ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాలు 20 ఉండగా, అందులో 13 దేశాలు భారత్‌లోనే ఉండడం గమనార్హం. ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో భారత్ ఒక ప్రముఖ స్థానంలో ఉంది. 2024లో స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ సంస్థ ఎఖింతితీ విడుదల చేసిన 'వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్' ప్రకారం, ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారతదేశంలోనివే ఉన్నాయి. ఈ జాబితాలో మేఘాలయలోని బైర్నీహట్ అగ్రస్థానంలో నిలిచింది. దేశ రాజధాని ఢిల్లీప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధానిగా గుర్తింపు పొందింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే చాలా ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



**భారత్‌లోని 13 కాలుష్య నగరాలు**

బైర్నీహట్(మేఘాలయ) అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది.
ఢిల్లీ అత్యంత కాలుష్య రాజధానిగా రికార్డు సష్టించింది.
ముల్లన్‌పూర్ (పంజాబ్)
ఫరీదాబాద్ (హర్యానా)
లోనీ(ఉత్తరప్రదేశ్)
న్యూఢిల్లీ
గురుగ్రామ్(హర్యానా)
గంగానగర్(రాజస్థాన్)
గ్రేటర్ నోయిడా(ఉత్తరప్రదేశ్)
భివాడీ(రాజస్థాన్)
ముజఫ్ఫర్‌నగర్(ఉత్తరప్రదేశ్)
హనుమాన్‌గఢ్ (రాజస్థాన్)
నోయిడా (ఉత్తరప్రదేశ్)

ఈ రిపోర్ట్‌లో కాలుష్య స్థాయిలను ఖఓ2.5 (పార్టిక్యులేట్ మ్యాటర్ 2.5) ఆధారంగా కొలుస్తారు. ఖఓ2.5 అనేది 2.5 మైక్రోమీటర్ల కంటే చిన్న కణాలను సూచిస్తుంది, ఇవి ఊపిరితిత్తుల్లోకి, రక్తప్రవాహంలోకి చొచ్చుకుపోయి శ్వాసకోశ వ్యాధులు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. భారత్‌లో సగటు ఖఓ2.5 స్థాయి 2024లో 50.6 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్‌గా నమోదైంది, ఇది 2023లో 54.4తో పోలిస్తే 7% తగ్గినప్పటికీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన సురక్షిత స్థాయి (5 మైక్రోగ్రామ్స్) కంటే ఇంకా 10 రెట్లు ఎక్కువగా ఉంది. ఢిల్లీలో సగటు ఖఓ2.5 స్థాయి 91.6 మైక్రోగ్రామ్స్‌గా ఉంది. ఇది చిఊబా సురక్షిత పరిమితి కంటే దాదాపు 18 రెట్లు ఎక్కువ.

**కాలుష్యానికి కారణాలు..**

భారత్‌లో కాలుష్యం పెరగడానికి ప్రధాన కారణాలు:
వాహన ఉద్గారాలు: ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్ వంటి నగరాల్లో ట్రాఫిక్ సాంద్రత వల్ల ఎక్కువ కాలుష్యం.
పారిశ్రామిక కాలుష్యం: ఫరీదాబాద్, భివాడీ వంటి ప్రాంతాల్లో పరిశ్రమల నుండి వెలువడే ఉద్గారాలు.
పంటల అవశేషాల దహనం: పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో స్టబుల్ బర్నింగ్ వల్ల ఉత్తర భారతదేశంలో కాలుష్యం పెరుగుతోంది.
నిర్మాణ ధూళి: వేగంగా అభివద్ధి చెందుతున్న నగరాల్లో నిర్మాణ కార్యకలాపాలు.
వాతావరణం: శీతాకాలంలో ఉష్ణోగ్రత తలక్రిందులు కావడం వల్ల కాలుష్య కణాలు గాలిలో చిక్కుకుంటాయి.

ఆరోగ్య ప్రభావం

భారత్‌లో వాయు కాలుష్యం ఒక తీవ్రమైన ఆరోగ్య సంక్షోభంగా మారింది. ఇది సగటు జీవిత కాలాన్ని 5.2 సంవత్సరాలు తగ్గిస్తుందని అంచనా. లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ అధ్యయనం ప్రకారం, 2009?2019 మధ్య ఏటా సుమారు 15 లక్షల మరణాలు ఖఓ2.5 కాలుష్యంతో సంబంధం కలిగి ఉన్నాయి.ప్రపంచంలోని టాప్ 20 కాలుష్య నగరాల్లో 13 భారత్‌లో ఉండటం ఆందోళనకరం. ఢిల్లీ వంటి రాజధాని నగరం కాలుష్యంతో కొట్టుమిట్టాడుతుంటే, బైర్నీహట్ వంటి చిన్న పట్టణాలు కూడా ఈ జాబితాలో చేరడం వాయు కాలుష్య సమస్య విస్తృతిని చూపిస్తోంది. ప్రభుత్వం 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్' వంటి చర్యలు చేపడుతున్నప్పటికీ, కఠిన నియంత్రణలు, ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను అధిగమించడం కష్టం. వాయు కాలుష్యాన్ని తగ్గించడం కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

## 144 కోట్లు దాటిన భారత జనాభా



**న్యూఢిల్లీ :** పంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశంగా గుర్తింపు ఉన్న భారత్‌లో జనాభా రోజు రోజుకూ పెరుగుతూనే ఉంది. 150 కోట్లవైపు వేగంగా దూసుకెళ్తోంది. మరో 77 ఏళ్లలో భారత జనాభా 2011 లెక్కల ప్రకారం రెట్టింపు అవుతుందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి అంచనా వేసింది. ఈమేరకు తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈమేరకు పేర్కొంది. ఈ నివేదికలో ఇంకా చాలా ఆసక్తికర విషయాలను వెల్లడించింది. పదేళ్లుగా ఇండియాలో శిశు మరణాలు బాగా తగ్గాయని తెలిపింది. 2011లో జరిపిన జనాభా లెక్కల ప్రకారం భారత జనాభా 121 కోట్లు. ఇప్పుడు అది 144.17 కోట్లకు చేరిందని ఐక్యరాజ్య సమితి జనాభా నిధి అంచనా వేసింది. 13 ఏళ్లలో 23 కోట్ల మంది పెరిగినట్లు తెలిపింది. ఇక చైనా 142.5 కోట్ల జనాభాతో ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్నట్లు నివేదిక వెల్లడించింది.ఇక ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారత్‌లో యువ జనాభా పెరిగింది. జనాభాలో 14 ఏళ్లలోపు వారు 24 శాతం మంది ఉన్నారు. 10 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న టీనేజర్లు 17 శాతం ఉండగా, 10 నుంచి 24 ఏళ్ల మధ్య యువత 68 శాతం ఉంది. ఇక 65 ఏళ్లు దాటిన వారి జనాభా కేవలం 7 శాతంగా ఉంది. ఇండియాలో యువ జనాభా ఎక్కువగా ఉండడం దేశ అభివృద్ధికి అనుకూల అంశం.ఇక భారత్‌లో ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరిగాయని ఐక్యరాజ్య సమితి తెలిపింది. అందుకే ప్రజలు ఎక్కువ కాలం జీవిస్తున్నట్లు వెల్లడించింది. దేశంలో పురుషుల సగటు ఆయుష్షు 71 ఏళ్లు ఉండగా, మహిళల ఆయుష్షు 74 ఏళ్లుగా ఉందని వివరించింది.మొత్తంగా ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం భారత్‌లో జనాభా పెరుగుతున్నా.. దేశంలో ఆర్థిక, సామాజిక పరిస్థితులు కూడా మెరుగవుతున్నాయి. ఆరోగ్య రంగం మెరుగుపడుతోంది. ఆయుష్షు పెరుగుతోంది. శిశు మరణాలూ తగ్గుతున్నాయి. ఇవన్నీ శుభసూచకమే అని భారతీయులు అభిప్రాయపడుతున్నారు. భారత జనాభా 150 కోట్లకు చేరిన తర్వాత.. తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

## మావోయిస్టుల లొంగుబాటు



**ఛత్తీస్‌గఢ్:** బీజాపూర్ జిల్లాలో 17 మంది మావోయిస్టులు పోలీసులు ఎదుట లొంగిపోయారు. గంగులూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున లొంగిపోయారు. లొంగిపోయిన 17 మంది మావోయిస్టుల్లో 9 మందిపై 24 లక్షల రివార్డ్ ఉందని ఎస్పీ జితేంద్ర కుమార్ తెలిపారు. గంగులూరు ఏరియా కమిటీ డీవీసీఎం దినేష్ మొడియం దంపతులు లొంగిపోయారు. 2025లో ఇప్పటి వరకూ 65 మంది మావోయిస్టులు లొంగిపోయారని..137 మందిని అరెస్టు చేశాం. 56 మంది వేర్వేరు చోట్ల జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన వారికి పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి రూ. 25 వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు.

# 10 నిముషాల ఆదా.. రూ.400 కోత

## ఓసీడీ డ్రైవర్ల వేతనానికి ఎసరు
## శ్రీకాళహస్తి ఆర్టీసీ నిర్వాకం
## అన్యాయమంటున్న ఓసీడీలు

స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి

ఆర్టీసీ ప్రయాణం "సురక్షితం..శుభప్రదం.. సుఖవంతం" అన్నది అన్ని బస్సులపై కనిపించే నినాదం. ఆ నినాదానికి తగ్గట్లుగానే ఎక్కువమంది ప్రజలు సుదూర ప్రయాణాల కోసం ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తున్నారు. అయితే గత దశాబ్ద కాలంగా ఆర్టీసీ శాఖలో ఖాళీగా ఉన్న రెగ్యులర్ డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేయకపోవడంతో తీవ్రమైన సిబ్బంది కొరత ఏర్పడుతోంది. మరీ ముఖ్యంగా వన్ మ్యాన్ సర్వీసులకు తెర తీయడంతో డ్రైవర్ల కొరత మరింత తీవ్రతరమైన పరిస్థితి. ఈ నేపథ్యంలోనే పాలక ప్రభుత్వాలు ఆర్టీసీ శాఖలో డ్రైవర్ల కొరతను ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్ల పేరిట భర్తీ చేసింది. అయితే వారి శ్రమకు తగ్గ రోజువారీ వేతనాన్ని ఇవ్వకపోవడంతో పెద్ద సంఖ్యలో ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లు విధులకు గైర్హాజరవుతున్నారు. ఫలితంగా కొత్తగా వచ్చే ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఆర్టీసీకి తడిసి మోపెడవుతున్న పరిస్థితి నెలకొంటుంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీకి ఆదాయాన్ని చేకూర్చడంలో భాగంగా శ్రీకాళహస్తి ఆర్టీసీ అధికారులు కొత్త ఎత్తుగడను తెరపైకి తెచ్చారు. రోడ్డు బాగుపడిందన.. 10 నిమిషాల సమయం ఆదా అయిందనీ.. వారికిచ్చే రోజు వారి వేతనంలో(రూ. 1600) రూ.400 కోత పెట్టింది. దీంతో ఇది అన్యాయం అంటూ ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లు లబోదిబోమంటున్నారు.

### 20 గంటలకు రూ.1600 తక్కువే

శ్రీకాళహస్తి ఆర్టిసి డిపో పరిధిలో 2019 నుంచి ఆల్ కాల్ డ్యూటీ డ్రైవర్ల కింద సుమారు 200 మంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరంతా నెల్లూరులోని కాకటూరులో శిక్షణ కూడా పొందారు. అయితే ఆర్టీసీ శాఖ ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్ల పట్ల అనుసరిస్తున్న విధానాలు నచ్చక సుమారు 150 మందికి పైగా ఇంటి ముఖం పట్టారు. కేవలం 40 మంది మాత్రమే ప్రస్తుతం ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరంతా శ్రీకాళహస్తి నుంచి తిరుపతికి, తిరుపతి నుంచి శ్రీకాళహస్తికి బస్సులను నడుపుతున్నారు. సాధారణంగా శ్రీకాళహస్తి నుంచి తిరుపతికి వెళ్లేందుకు గతంలో జాతీయ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న దృష్ట్యా ఎక్స్ప్రెస్/ నాన్ స్టాప్‌లకు గంట నుంచి గంటా 15 నిముషాలు పట్టేది. పల్లె వెలుగు బస్సులకైతే గంటా 30 నిముషాలు పట్టేది. పల్లె వెలుగు బస్సులు నడిపే ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లు 5 ట్రిప్పులు, ఎక్స్ ప్రెస్/నాన్ స్టాప్ బస్సులు నడిపే వారు 6 ట్రిప్పులు నడపాలన్న నిబంధన ఉంది. రాష్ట్ర ఆర్టీసీ శాఖ ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లకు గంటకు రూ.100 రోజు వారీ వేతనం చెల్లించాలని అదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో నాన్ స్టాప్ బస్సులు నడిపే ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లు తమకిచ్చిన ఆరు ట్రిప్పులను పూర్తి చేసుకోవాలంటే సుమారు 18 గంటల సమయం పడుతుంది. పల్లె వెలుగు డ్రైవర్లకు 12 గంటలు పడుతుంది. ఈ క్రమంలో నాన్ స్టాపు బస్సులను నడుపుతున్న ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లకు జాతీయ రహదారి పనులు జరుగుతున్న నేపథ్యంలో ఒక్కో ట్రిప్పు తిరగడానికి సమయం అదనంగా అవుతుండడంతో 2019 నుంచి రోజు వారీ వేతనాన్ని రూ.1600కు పెంచారు. అయితే మార్చి 11వ తేదీ నుంచి వారి వేనాన్ని రూ.1200కు తగ్గిస్తున్నట్లు శ్రీకాళహస్తి ఆర్టీసీ యాజమాన్యం నుంచి ఆదేశాలు జారీ కావడంతో ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లు ఒక్కసారిగా షాక్ గురయ్యారు. ఆర్టీసీ యాజమాన్యం తమని ట్రిప్పులు, ఆ ట్రిప్పుకు పట్టే సమయాన్ని బట్టి వేతనాన్ని నిర్ణయిస్తున్నారనీ, కానీ వాస్తవ పరిస్థితుల్లోకి పోతే ఒక ట్రిప్పు పూర్తి చేసుకోవడానికి సుమారు మూడు గంటల సమయం పడుతుందని ఆల్ కాల్ డ్యూటీ డ్రైవర్లు చెబుతున్న మాట. ఈ లెక్కన తాము ఆరు ట్రిప్పులను పూర్తి చేయడానికి సుమారు 18 గంటల నుంచి 20 గంటల సమయాన్ని తీసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ జాతీయ రహదారి పనులు పూర్తయ్యాయనీ, శ్రీకాళహస్తి నుంచి తిరుపతికి వెళ్లే సమయం 50 నిముషాలేనని లెక్క గట్టి తమకు రూ.1200 ఇస్తే చాలని వేతనంలో కోత పెట్టడం దుర్మార్గమైన చర్యని డ్రైవర్లు మండిపడుతున్నారు. తమకు న్యాయం చేయాలని ప్రాధేయ పడుతున్నారు.



### మార్గం సుగమమైందని: ముని చంద్రయ్య, డిపో మేనేజర్, శ్రీకాళహస్తి ఆర్టిసి



గతంలో జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న దృష్ట్యా నాన్ స్టాప్ బస్సులను నడిపే ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లకు రోజువారీ వేతనం రూ. 1600 ఇస్తున్న మాట వాస్తవమే. కానీ ప్రస్తుతం రోడ్డు పనులు పూర్తయ్యాయి. కేవలం 50 నిమిషాల్లోనే తిరుపతికి చేరుకుంటున్నారు. ఆరు పూర్తి ట్రిప్పులు తిరగడానికి వారికి 10 గంటల సమయమే పడుతుంది. కానీ వారికి మేము 200 అదనంగానే ఇస్తున్నాము. ఆల్ కాల్ డ్యూటీ డ్రైవర్ల డిమాండులో న్యాయం లేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నడుచుకుంటున్నాం.

## పర్యావరణ సదస్సు కోసం
## పచ్చటి చెట్లను నరికేస్తున్న బ్రెజిల్

**అతిథుల రాకపోకల కోసం చెట్లను కొట్టేసి రోడ్డు నిర్మాణం**

**అమెజాన్ అటవీ ప్రాంతంలో సమిట్ కోసం బ్రెజిల్ ఏర్పాట్లు**

**సదస్సు ఉద్దేశానికి విరుద్ధంగా ప్రవర్తించడంపై వెల్లువెత్తుతున్న విమర్శలు**



పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ఉద్దేశించిన సదస్సు కోసం బ్రెజిల్ ప్రభుత్వం పచ్చటి చెట్లను నరికిస్తోంది.. పచ్చదనం పెంచుకోవాల్సిన ఆవశ్యకతను చాటిచెప్పే సదస్సు కోసం ఏర్పాట్లు చేస్తూ అదే పచ్చదనాన్ని తొలగిస్తోంది. విరివిగా మొక్కలు నాటాలని ప్రపంచానికి సందేశం ఇచ్చే సదస్సు కోసం ఇలా అడవులను నాశనం చేస్తూ ఏం చెప్పాలనుకుంటోందని బ్రెజిల్ పై సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెజాన్ అడవులు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయి.. వాతావరణంలోని కర్బన ఉద్గారాలను గ్రహించి భూమి వేడెక్కకుండా చూడటంలో, జీవవైవిధ్యంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణలో కీలకమైన అమెజాన్ అడవులను ధ్వంసం చేయడంపై నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ ఏడాది నవంబర్ 30న బ్రెజిల్ లో క్లైమేట్ సమిట్ జరగనుంది. ప్రపంచం నలుమూలల నుంచి సుమారు 50 వేల మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతారని అధికారుల అంచనా. భూమి మీద నానాటికీ పెరిగిపోతున్న ఉద్గారాలు, కాలుష్యంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. పచ్చదనాన్ని పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రపంచానికి చాటి చెప్పడమే దీని ఉద్దేశం. ఈ సదస్సు నిర్వహణ కోసం బ్రెజిల్ ఇప్పటికే ఏర్పాట్లు మొదలుపెట్టింది. ప్రతినిధుల బస, రాకపోకలు, సమిట్ వేదిక కోసం అమెజాన్ అటవీ ప్రాంతాన్ని ఎంపిక చేసిన ప్రభుత్వం.. అక్కడ ప్రతినిధుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతినిధుల రాకపోకలు సాఫీగా సాగేందుకు, ట్రాఫిక్ చిక్కుల నుంచి తప్పించుకోవడానికి కొత్తగా ఓ రోడ్డును నిర్మిస్తోంది. ఇంతవరకూ బాగానే ఉన్నా.. రోడ్డు నిర్మాణం కోసం వందలాది పచ్చని చెట్లను నేలమట్టం చేయడంపై ఇంటా బయటా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ కొత్త రోడ్లు తమ జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నాయని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. వన్యప్రాణులకు ప్రమాదకరంగా మారవచ్చని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్రెజిల్ తీరు వాతావరణ సదస్సు అసలు ఉద్దేశానికి విరుద్ధంగా ఉందని మండిపడుతున్నారు. 'పర్యావరణ సదస్సును అమెజాన్ అడవుల్లో నిర్వహిస్తున్నాం నిజమే కానీ, అమెజాన్ అడవుల కోసం కాదు కదా" అంటూ ఆ దేశ అధ్యక్షుడు సమర్థించుకున్నారు.

# చంద్రయాన్-4కి మార్గం సుగమం!

హెూలీ పండుగకు ముందు ఇస్రో దేశ ప్రజలకు శుభవార్త చెప్పింది. స్పాడెక్స్ ఉపగ్రహాన్ని విజయవంతంగా అన్‌డాక్ చేసినట్లు ప్రకటించింది. దాంతో చంద్రయాన్-4 మార్గం సుగమం అయ్యింది. అంతరిక్షలో ఉపగ్రహాలను కలిపే ప్రక్రియను డాకింగ్‌గా పిలుస్తారు. వాటిని మళ్లీ వేరే చేసే ప్రక్రియనే అన్‌డాకింగ్ అంటారు. ఇస్రో గతేడాది డిసెంబర్ 30న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పాడెక్స్) మిషన్‌ను ప్రారంభించింది. ఈ మిషన్ విజయవంతం కావడంతో స్పేస్‌స్టేషన్, చంద్రయాన్-4 తదితర మానవ అంతరిక్ష కార్యకలాపాలకు మార్గం సుగమం కానున్నది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఇస్రోను అభినందించారు. ఇది ప్రతి భారతీయుడికి సంతోషకరమైన విషయమన్నారు. స్పాడెక్స్ ఉపగ్రహాలు అద్భుతంగా డీ డాకింగ్ జరిగాయన్నారు. ఇది భారత్ స్పేస్‌స్టేషన్, చంద్రయాన్-4, గగన్‌యాన్ సహా భవిష్యత్‌లో ప్రతిష్టాత్మకమైన మిషన్‌లకు ఎంతో సహాయపడుతుందన్నారు. ఈ మిషన్లు ముందుకు సాగేందుకు మార్గం సుగమం చేస్తుందన్నారు. ఇదిలా ఉండగా.. జనవరి 16న భాతర్ తొలిసారిగా స్పాడెక్స్ మిషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. తొలిసారిగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేపట్టింది. ఇందులో ఇస్రో ఉపగ్రహాలను విజయవంతంగా డాక్ చేసింది. డాకింగ్ టెక్నాలజీ కలిగి ఉన్న నాలుగో దేశంగా భారత్ నిలిచింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ ఘనత సాధించిన దేశంగా భారత్ ఘనత సాధించింది. ఇస్రో త్వరలోనే భారీ ప్రయోగాలను చేపట్టబోతున్నది. ఈ ప్రయోగాల కోసం తప్పినసరిగా డాకింగ్ టెక్నాలజీ అవసరం. ఈ క్రమంలోనే ఇస్రో గతేడాది డిసెంబర్ 30న రెండు ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ-సీ 60 రాకెట్ సహాయంతో ఇస్రో నింగిలోకి పంపింది. ఈ ఏడాది జనవరిలో స్పాడెక్స్ ఉపగ్రహాలు చేజర్, టార్గెట్ రెండు ఒక్కదానికొకటి దగ్గరగా తీసుకువచ్చి.. ఆ తర్వాత డాకింగ్ ప్రక్రియను ఇస్రో పూర్తి విజయవంతంగా పూర్తి చేసింది.



# ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు

-మొదటిపేజీ తరువాయి

175 నియోజవకర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందలో భాగంగా మొదట జిల్లాకు ఒకటి చొప్పున 26 జిల్లాల్లో తక్షణం 26 ఎంఎస్ఎంఈ పార్కులు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రతిపాదించిన రతన్ టాటా ఇన్నోవేషన్ కేంద్రాలను నెలరోజుల్లోగా రాష్ట్రంలోని 5 ప్రాంతాల్లో 5 సెంటర్లు నెలకొల్పాలని చెప్పారు. పెట్టుబడులు గ్రౌండ్ అయ్యే వరకు ఆయా సంస్థల వెనుకపడాలని.... నిరంతరం ఫాలోఅప్ చేయాలని సిఎం సూచించారు. ఒప్పందాలు చేసుకున్న సంస్థలకు వేగంగా అనుమతులు ఇవ్వడంతో పాటు... క్షేత్ర స్థాయిలో ఆయా ప్రాజెక్టులు పనులు మొదలుపెట్టేలా చూడాలన్నారు. ఈ విషయంలో అటు మంత్రులు, ఇటు అధికారులు మరింత వేగంగా పనిచేయాలని సిఎం సూచించారు. అప్పుడే ప్రతి ఏడాది ప్రగతి, ఫలితం కనిపిస్తుందని సిఎం అభిప్రాయపడ్డారు.

**4వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన సంస్థల వివరాలు ఇలా..**

ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్ : నాయుడుపేట %-% రూ.1,742 కోట్ల పెట్టుబడులు, 2,000 ఉద్యోగాలు. దాల్మియా సిమెంట్ : కడప జిల్లా %-% రూ.2,883 కోట్ల



పెట్టుబడులు, 354 ఉద్యోగాలు. లులూ గ్లోబల్ ఇంటర్నేషనల్ : విశాఖపట్నం %-% రూ. 1,500 కోట్ల పెట్టుబడులు. సత్యవీడు రిజర్వ్ ఇన్ఫ్రాసిటీ ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీసిటీ %-% రూ. 25,000 కోట్ల పెట్టుబడులు, 50,000 ఉద్యోగాలు. ఇండోసాల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ : రూ.58,469 కోట్ల పెట్టుబడులు, 13,050 ఉద్యోగాలు. బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ ప్రైవేట్ లిమిటెడ్ : రూ.1,175 కోట్లు, 1,500 ఉద్యోగాలు. ఏపీ ఎన్జీఈఎల్ హరిత్ అమ్రిత్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు %-% రూ.22,000 కోట్ల పెట్టుబడులు, 8,300 ఉద్యోగాలు. ఆస్తా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : అన్నమయ్య, కడప జిల్లాలు %-% రూ.8,240 కోట్లు, 4,000 ఉద్యోగాలు. మేఫెయిర్ బీచ్ రిసార్ట్స్, కన్వెన్షన్ : రూ. 400 కోట్ల పెట్టుబడులు, 750 ఉద్యోగాలు. ఒబెరేయ్ విలాస్ రిసార్ట్ : రూ. 250 కోట్ల పెట్టుబడులు, 150 ఉద్యోగాలు రానున్నాయని సీఎం వెల్లడించారు.

# విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చింది టీడీపీనే

-మొదటిపేజీ తరువాయి


తెలిపారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్‌లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. గతంలో ట్రాన్స్ మిషన్ నష్టాలు 23 శాతం అని దేశంలో తొలిసారి నిర్ధారించింది కూడా ఏపీనే అని అన్నారు. విభజన తర్వాత కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. టీడీపీ హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు.

**రాష్ట్ర విభజన సమయంలో..**

ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 83 శాతం పీఎల్ఎఫ్‌తో నడిపించామన్నారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని.. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమన్నారు. గత 30 ఏళ్ల పాలనా సమయాన్ని బేరీజు వేసుకుంటే వాస్తవాలు వెలుగు చూస్తాయని తెలిపారు. విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని లోటు పరిస్థితికి తీసుకెళ్లింది వైసీపీ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. పరిశ్రమలు కరెంటు వాడితే సర్ఛార్జి విధించిన పరిస్థితి గత ప్రభుత్వానిదన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత రాష్ట్ర విభజన సమయంలో ఉందన్నారు.

**ఓ వ్యక్తి ఈగోకు..**

2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. ఏపీలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందన్నారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. అయితే 2019-24లో అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైసీపీ పీపీఏలను రద్దు చేసేసిందన్నారు. పీపీఏల రద్దు విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందన్నారు. దావోస్ లాంటి చోట కూడా పీపీఏలను రద్దు చేయటంపై చర్చ జరిగిందని తెలిపారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజానా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాలేదన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు



విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు.

**విద్యుత్ వ్యవస్థపై వైసీపీ వేసిన భారం..**

టారిఫ్ అడ్జస్ట్‌మెంట్, ఫ్యూయల్ సర్ఛార్జ్ , ట్రూ ఆప్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని చెప్పి రూ. 32,166 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం కూడా 4.6 శాతం మేర తగ్గిపోయిందని చెప్పారు. వినియోగదారులు, విద్యుత్ వ్యవస్థపైనా గత ప్రభుత్వం వేసిన భారం రూ.1 లక్ష కోట్లు అని తెలిపారు. విద్యుత్ రంగంలో వారసత్వంగా కొన్ని సమస్యలు కూటమి ప్రభుత్వానికి వచ్చాయన్నారు. సెకీ ద్వారా చేసుకున్న పవర్ సప్లై అగ్రిమెంటు రాష్ట్రానికి భారంగా మార్చేశారన్నారు. ఒకసారి సంతకాలు చేసిన తర్వాత ప్రభుత్వంగా దాన్ని వెనక్కు తీసుకోలేమన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సరిచేసేందుకు ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం చేస్తోందని వెల్లడించారు. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ, బయోఫ్యూయెల్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను స్మార్ట్ గ్రిడ్ ద్వారా సరఫరా చేయాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

**ప్రతీ ఇంటిపై సోలార్ ఫలకాలు...**

విద్యుత్ రంగం విస్తృతంగా పెరిగినందున వ్యయం అనేది గణనీయంగా తగ్గాలన్నారు. గత ఐదేళ్లలో రూ. 5.16 పైసలు ప్రతీ యూనిట్ సగటు విద్యుత్ కొనుగోలు వ్యయం చేశారన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి యూనిట్ కొనుగోలు వ్యయం రూ4.80కు తగ్గిస్తామన్నారు. వచ్చే విద్యుత్‌ను పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి కోసం వినియోగిస్తామన్నారు. దేశం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తే ఏపీ ఒక్కటే 160 గిగావాట్లను ఉత్పత్తి చేస్తుందని ప్రకటించామన్నారు. పీఎం సూర్యఘర్ కింద ప్రతీ ఇంటిలోనూ విద్యుత్ ఉంటుందన్నారు. డెమాక్రాటైజేషన్ ఆఫ్ ఎనర్జీ అన్నది ఇప్పుడు ఓ కీలక విధానమని తెలిపారు. అలాగే ప్రోస్యూమర్ అన్నది ఇప్పుడు ఓ కొత్త పదమని, ప్రోడ్యుసర్ కమ్ కంజ్యూమర్‌గా ప్రతీ ఇల్లూ మారాలని ఆకాంక్షించారు. 2 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర ఫలకాలను ప్రతీ ఇంటిపైనా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వందశాతం మేర సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీ మారాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ రావాలని తెలిపారు. ప్రతీ ఇంటికీ 240 యూనిట్ల మేర విద్యుత్ ఉత్పత్తి అవుతుందని.. ప్రస్తుతం రాష్ట్రంలో సగటు వినియోగం 100 యూనిట్ల మేర ఉంటోందన్నారు. మిగతా విద్యుత్ అంతా డిస్కమ్‌లు కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తాయని చెప్పారు.

**ఇదే లక్ష్యం...**

20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల్లోనూ సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ ఏడాది 20 లక్షల ఇళ్లపై ఈ తరహా రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్లు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. తద్వారా 1440 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటు సోలార్ పంప్ సెట్ల వద్ద కూడా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందన్నారు. రైతులు కూడా ఈ సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. సబ్ స్టేషన్లను కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం ద్వారా పంపిణీ నష్టాలను అరికట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలు 9 శాతంగా ఉన్నాయన్నారు. మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తామని తెలిపారు. 960 మెగావాట్ల జల విద్యుత్ కూడా పోలవరం ప్రాజెక్టు ద్వారా అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# అన్నిదార్లు పిఠాపురం వైపే

-మొదటిపేజీ తరువాయి

పరిశీలించారు. ఆసాంతం పరిశీలించి తగు సూచనలు అందించారు. సభా ప్రాంగణం మొత్తం కలియ తిరిగి ఏ ఏ ప్రాంతాల్లో ఎలాంటి ఏర్పాట్లు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఏ కమిటీ ఎలా పని చేయాలి? ఎక్కడ పని చేయాలి అన్న వివరాలను సైతం అడిగి తెలుసుకున్నారు. కమిటీల సభ్యులకు తగు సూచనలు అందించారు. అనంతరం సభా ప్రాంగణంలోనే నాదెండ్ల మనోహర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గతంలో ఆవిర్భావ సభ జరిపినప్పుడు బందోబస్తు కోసం కోరితే పోలీస్ శాఖ పై నుంచి వచ్చిన ఆదేశాల మేరకు అంతంత మాత్రమే స్పందించేది. ఇప్పుడు ఆవిర్భావ సభ కోసం ఏకంగా 1600 మంది పోలీసులు బందోబస్తు కోసం రావడం శుభ సూచకం. కేవలం పిఠాపురం నుంచే కాకుండా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి, రాష్ట్రంలోని నలువైపుల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీగా జన సైనికులు, వీర మహిళలు తరలివచ్చే అవకాశం ఉంది. వారికి తగినంతగా మనం ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. దీనికి పార్టీ తరపున నియమించిన కమిటీలు ఎప్పటికి అప్పుడు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉంది.

**మనమంతా నాయకుడికి నిండు మనసుతో కృతజ్ఞత చెప్పుకోవాలి**

జనసేన పార్టీ ప్రస్థానంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎదుర్కొన్న అవమానాలు, అవరోధాలు దాటి ఇప్పుడు ఇంత ఘనమైన పండుగ నిర్వహించుకుంటున్నామంటే మనమంతా నాయకుడికి కృతజ్ఞులై ఉండాలి. ఆయన మనకు సమాజంలో తీసుకొచ్చిన గౌరవం, పార్టీ ద్వారా ఆయన ఆశయాలకు తోడు నిలవడం మనకు ఓ మధురానుభూతి. దీనికి మనం ఎల్లవేళలా పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలుపుతూనే ఉండాలి. అధికారం లేనప్పుడు ప్రజల కోసం ఎలా పోరాటాలు చేశారో అధికారంలో ఉన్నప్పుడు కూడా పవన్ కళ్యాణ్ ప్రజల కోసం అంతే తపిస్తున్నారు. తన పరిధిలో ఉన్న శాఖల ద్వారా విశేషంగా ప్రజలకు సేవలు అందించాలని పాలన సాగిస్తున్నారు. ఓ గొప్ప పోరాటం తాలూకా ఫలితం తర్వాత వచ్చిన గొప్ప సమయం ఇది. దీన్ని మనమంతా ఉత్సవంలా జరుపుకుందాం. మచిలీపట్నం తర్వాత నిర్వహించిన అతి పెద్ద సభగా ఇది నిలుస్తుంది. దేశంలో ఇప్పటి వరకు ఏ పార్టీ కూడా నిర్వహించనంత ఘనంగా జయ కేతనం సభ ఉండబోతోంది. ఇది మనమంతా గర్వించదగ్గ సమయం.

**ఎండ పెరుగుతోంది జాగ్రత్త**

జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ బిందు మాధవ్ ఇప్పుడే మారుతున్న వాతావరణం తాలూకా హెచ్చరికలు తెలిపారు. ఎండలు బాగా పెరుగుతున్న దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీనికి మనం కూడా సిద్ధంగా ఉండాలి. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. ప్రత్యేకంగా మెడికల్ కమిటీ ఏర్పాటు చేశాం. దీంతోపాటు మెడికల్ సిబ్బంది కూడా సభా స్థలంలో సిద్ధంగా ఉండాలి. మొత్తం 12 అంబులెన్సులను సిద్ధంగా ఉంచాం. అలాగే చుట్టుపక్కల ఆసుపత్రిల సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా సూచనలు చేశాం. దీంతోపాటు సభకు వచ్చేవారికి మంచినీళ్ల ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, పుచ్చకాయలు కూడా ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం. లక్షల్లో బిస్కెట్ ప్యాకెట్లు సిద్ధంగా ఉన్నాయి. అలాగే భోజన ఏర్పాట్లను నాయకులు విరివిగా చేయడం అభినందనీయం. సభకు వచ్చిన వారెవరు ఆకలి లేదా దాహంతో వెళ్లకుండా తగిన ఏర్పాట్లు చేయడం అభినందనీయం. దీనిని సభ రోజు కచ్చితంగా అమలు అయ్యేలా చూసుకోవాలి. ఏ కమిటీకి ఇచ్చిన బాధ్యత ఆ కమిటీ కచ్చితంగా నిర్వహించాలి.

**పార్కింగ్ స్థలాలు, గ్యాలరీలు ప్రత్యేకంగా**

ఎటువైపు నుంచి సభకు వచ్చే వారికి అటు వైపుగా ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను కేటాయించాం. అలాగే ప్రత్యేకంగా గ్యాలరీలు ఉన్నాయి. మహిళలకు ప్రత్యేకంగా గ్యాలరీలు, సౌకర్యాలు కల్పించాం. సభా ప్రాంగణంలో పార్టీ తరపు నుంచి 75 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. ఎక్కడా ఎలాంటి అవాంతరం లేకుండా సభ జరిగేలా ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. మధ్యాహ్నం 3.30 గంటలకు సభ ప్రారంభమవుతుంది. వివిధ రకాల సంస్కృతులను ప్రతిబింబించేలా కల్చరల్ ప్రోగ్రామ్స్, ఒకరి తర్వాత ఒకరు నాయకుల ప్రసంగాలు, మధ్యలో ప్రత్యేకంగా తొమ్మిది ఆడియో, వీడియో పార్టీ ప్రస్థాన కథనాలు ఉంటాయి. అనంతరం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రసంగం ఉంటుంది. రోడ్డుకు నలువైపులా ఎల్ఈ డి స్క్రీన్లు, నాలుగు కిలోమీటర్ల మేర ఆడియో వినిపించేలా ప్రత్యేకంగా బాక్సులు ఏర్పాటు చేసాం. అలాగే ఈసారి ప్రత్యేకంగా బాణసంచా ఏర్పాట్లు కన్నుల విందుగా ఉండబోతున్నాయి. ఈ సభ ఇప్పటివరకు ఎవరూ జరపని అతిపెద్ద సభ. ప్రతి ఒక్కరు దీని విజయవంతం చేయడానికి పాటుపడదాం.

**వాలంటీర్ల సేవలు కీలకం**

పార్టీకి మొదటి నుంచి వాలంటీర్ల సేవలు చాలా కీలకం. ఇప్పుడు కూడా వారి సేవలు ఎంతగానో ఉపయోగపడతాయి. పోరాట యాత్ర దగ్గర నుంచి వారాహి యాత్ర, తర్వాత జరిగిన ఆవిర్భావ సభల్లో పార్టీ వాలంటీర్లు చేసిన సేవలు విశేషమైనవి. ఇప్పుడు కూడా వాలంటీర్లు పోలీసులకు సహకరిస్తూ తగువిధంగా పనిచేయాలి.

## రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన..



-మొదటిపేజీ తరువాయి

పాలుపోసినట్లేనంటూ చేసిన తీవ్ర వ్యాఖ్యలను గవర్నర్ దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే సందర్భంలో ఎటువంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ సమదృష్టితో పాలనను అందిస్తానంటూ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన చంద్రబాబు, దానికి విరుద్దంగా చేసిన వ్యాఖ్యలపై తక్షణం గవర్నర్ చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రజాస్వామిక స్పూర్తికి వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వంలో సంక్షేమాన్ని అందుకునే లబ్ధిదారులకు పార్టీలు, వర్గాలు ఉండవని అన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన ప్రమాణాలతో అర్హతను బట్టి పథకాలను వర్తింపచేస్తారని, కానీ చంద్రబాబు మాత్రం ఒక వర్గానికి మాత్రమే మేలు చేయాలని, కొందరి పట్ల వివక్ష చూపించాలంటూ చేసిన వ్యాఖ్యలు దారుణమని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఇప్పటి వరకు ఏ రాజకీయ నాయకుడు చంద్రబాబులా మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలోని ఏ రాజకీయపార్టీ అయినా వారి సిద్ధాంతాలు, విధానాల ప్రకారం పనిచేస్తుందని, రాష్ట్రంలోని మొత్తం ప్రజలకు మేలు చేసేలా పనిచేయాలన్నదే వారి లక్ష్యంగా పెట్టుకుంటారని అన్నారు. ఏ పార్టీ అయినా వ్యక్తిగత ఏజెండాతో పనిచేయవని, కానీ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న చంద్రబాబు దానికి భిన్నంగా చేసిన వ్యాఖ్యలు, ఆయన అనుసరిస్తున్న విధానాలపై తక్షణం స్పందించాలని గవర్నర్‌ను కోరామని తెలిపారు. సామాన్యుల అవసరాలకు కూడా రాజకీయ పార్టీ రంగు పులమడం దారుణమన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల ప్రయోజనాల కోసమే వైఎస్సార్‌సీపీ.. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వ మెడలు వంచి ప్రజలకు ప్రయోజనాలు కలిగించేలా వ్యవహరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లు, చివరికి జర్నలిస్ట్‌లపైన కూడా తప్పుడు కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని కూడా గవర్నర్ దృష్టికి తీసుకువచ్చామని బొత్స సత్యనారాయణ తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేరుగు నాగార్జున, విడదల రజనీ, కారుమూరు వెంకట నాగేశ్వరరావు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు వున్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమను సెయిల్‌లో విలీనం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఆయన పిలుపునిచ్చారు. కేంద్రం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పబ్లిక్‌రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేసి, కార్పొరేట్‌లకు అప్పగిస్తూ, వారి ఆస్తులను పెంచుకునేందుకు ఉపయోగపడుతోంది. విశాఖ ఉక్కు%-%ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 32 మంది ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేసేందుకు కేంద్రం కుటిలయత్నాలు చేస్తోంది. కేంద్రం ప్యాకేజీ పేరుతో మోసం చేస్తోంది. ఉద్యోగులకు జీతాలు సక్రమంగా చెల్లించడం లేదు. పైగా వీఆర్ఎస్ పేరుతో ఉద్యోగులను ఇళ్లకు పంపుతున్నారని ధ్వజమెత్తారు.

## విజయసాయి అప్రూవర్‌గా మారుతున్నారా...

**విజయవాడ :** వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి మనసులో తాను లేనన్న విషయం తెలియగానే మనసు విరిగిపోయిందని వైసీపీలో తను ఒక్కొక్క మెట్టు దిగుతున్న కొద్ది కొంతమంది ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ జగన్ చుట్టూ ఒక కోటరీ లా తయారయ్యారని " వైసిపి మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు. పార్టీ నుంచి బయటికి వెళ్లిపోతున్న టైంలో అధినాయకత్వంపై ఎలాంటి విమర్శలు చేయని సాయి రెడ్డి విజయవాడలో సిఐడి ముందు విచారణకు హాజరైన సమయంలో మీడియా ముందు తన వేదనంతా బయట పెట్టేశారు. కాకినాడ పోర్టులో వాటాలను విజయసాయిరెడ్డి, అల్లుడి సోదరుడు శరత్ చంద్రరెడ్డి,వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్‌రెడ్డి బలవంతంగా లాగేసుకున్నారని పోర్టు యజమాని ఐ.ం రావు సిఐడికి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు పెట్టి సీఐడీ నోటీసులు అందజేసింది. మొదట్లో చంద్రబాబు నాయుడిపై విజయ సాయిరెడ్డి నిప్పులు చెరిగారు. అది గతం ఇప్పుడు ఆయన వైసీపీ మాజీ నేత. అందుకే కానీ బుధవారం విచారణకు హాజరైన తర్వాత ఆయన శైలి మారిపోయింది. ప్రధానంగా వైసిపి హైకమాండ్‌ని టార్గెట్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు.కాకినాడ పోర్టు వివాదంలో తన పాత్ర లేదని చేసిందంతా వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి అని చెప్పారు. వాళ్లు అమెరికా వెళ్ళినప్పుడు కేసు వేసిన కె.వి రావు ఇంట్లోనే ఉండేవారిని ఆరోపించారు విజయసాయిరెడ్డి. అలాగే ఈ కేసుకు సంబంధం లేని మద్యం స్కాంపై కూడా మాట్లాడుతూ అప్పటి జగన్ ప్రభుత్వం అడ్వైజర్ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కనుసన్నల్లోనే వ్యవహారం నడిచిందని బాంబు పేల్చారు. ఆ కేసులో కూడా విజయసాయిరెడ్డి సహా వైసీపీకి చెందిన చాలా ముఖ్యమైన వాళ్ళ పేర్లు ఉన్నాయి. దీనిపై సిట్ వేశారు ప్రస్తుతం విచారణ సాగుతోంది. త్వరలోనే కొన్ని పెద్ద తలకాయల అరెస్టులు తప్పవని అంటున్నారు.వైసీపీ నుంచి ఎవరైనా తనపై విమర్శలు చేస్తే చాలా విషయాలు మాట్లాడతా అంటూ విజయసాయిరెడ్డి వార్నింగ్ పంపించారు. దీనితో విజయసాయిరెడ్డి త్వరలో అప్రూవర్‌గా మారతారా అంటూ ఏపీ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. విచిత్రంగా సాయి రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేసినా పార్టీ నుంచి పెద్ద లీడర్లు ఎవరూ ఇంతవరకూ స్పందించలేదు. దాంతో విజయసాయి రెడ్డి దగ్గర పార్టీకి చెందిన చాలా రహస్యాలు ఉన్నాయన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. పార్టీ వదిలి తాను వెళ్తాను అన్నప్పుడు "తనకు విశ్వసనీయత లేదని, భయపడ్డానని, ప్రలోభాలకు లొంగి పోయానని " జగన్ అన్నారు. కానీ తనకు అలాంటివేవీ లేవని.. సిబిఐ,ఈడీ కేసులు ఉన్నా భయపడలేదని చెప్పుకొచ్చారు విజయసాయి రెడ్డి. జగన్ చుట్టూ ఏర్పడిన కోటరీ ఆయనకు వాస్తవాలు తెలియకుండా చేస్తుందని ఆరోపించారు. నాయకుడు చెప్పుడు మాటలు వినడం మొదలుపెడితే పార్టీకి ప్రజలకు తీవ్ర నష్టమని హెచ్చరించారు. గత మూడున్నర ఏళ్లుగా అవమానాలు ఎదుర్కొంటూ వచ్చానని సాయిరెడ్డి అన్నారు. సజ్జల రామకృష్ణ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఒకోను ఉద్దేశించి విజయ సాయిరెడ్డి ఈ కామెంట్స్ చేశారని సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. విజయ సాయి రెడ్డిని ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించి వైవి సుబ్బారెడ్డిని పంపించారు. ఢిల్లీలోనూ వైవి సుబ్బారెడ్డికి ప్రాధాన్యత పెంచారు. సీఎం క్యాంపు కార్యాలయంలో మొత్తం సజ్జలదే హవా కావడం తనను దూరం పెట్టారనేది విజయసాయి రెడ్డి అభిప్రాయం. అధినాయకుడు జగన్ దగ్గరే తనకు విలువ లేదని తెలిసి మనసు విరిగిపోయిందని ఆయన మొదటిసారిగా మీడియా ముందు బాధ వెళ్లబుచ్చారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే త్వరలోనే విజయ సాయి రెడ్డి తనపై నమోదైన కేసుల్లో అప్రూవర్‌గా మారే అవకాశం లేకపోలేదని అంటున్నారు. అదే గనుక జరిగితే వైసీపీలో పెద్ద తలకాయలకు చాలా ఇబ్బందులు తప్పవని అప్పుడే రాజకీయ వర్గాల్లో చర్చలు ఊపందుకున్నాయి.

## పవన్ కళ్యాణ్ శాఖలో లోకేష్ చొరవ

**విజయవాడ :** నారా లోకేష్ క్షమాపణ చెప్పారు. నల్లమల లోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం కాశీనాయన సత్రాన్ని అటవీ అధికారులు కూల్చేశారు. నిరంతర అన్నదానం జరిగే కట్టడాలు కూడా ఇందులో ఉన్నాయి. టైగర్ జోన్ ఏర్పాటు, అటవీ శాఖ నిబంధనల వల్ల ఫారెస్ట్ అధికారులు నల్లమల అటవీ ప్రాంతంలోని కాశీనాయన ఆశ్రమాన్ని కూల్చేశారు. దీనిపైనే నారా లోకేష్ క్షమాపణ చెబుతూ ప్రజల మనోభావాల్ని విజ్ఞప్తులను అధికారులు దృష్టిలో పెట్టుకుని ఉంటే బాగుండేదని.. ఈ ఘటన కు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అలాగే కూల్చేసిన కట్టడాలని తిరిగి తాను నిర్మిస్తానని భక్తులకు హామీకు ఇచ్చారు.నారా లోకేష్ ప్రకటన భక్తులకు ఊరట కలిగించిన మాట వాస్తవమే కానీ ఆ శాఖ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి చెందింది కావడం విశేషం.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# యూనియన్ బ్యాంక్ దోపిడీ కేసులో అసిస్టెంట్ మేనేజర్ సూర్య తేజ అరెస్టు

## ఖాతాదారుల నగలు తనఖా పెట్టి రెండు కోట్ల 80 లక్షలు లూటీ.

నాగలాపురం -స్వర్ణ సాగరం మార్చి 13:

నాగలాపురం పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించి ఇంటి దొంగల దోపిడీ కేసులో అసిస్టెంట్ మేనేజర్గా పనిచేస్తున్న నిందితుడు ఆరవ.సూర్యతేజను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాయుడు,నాగలాపురం సబ్ ఇన్స్పెక్టర్ సునీల్ ఆధ్వర్యంలో నిందితున్ని మీడియా ముందు ప్రవేశ పెట్టారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాయుడు మాట్లాడుతూ నాగలాపురం యూనియన్ బ్యాంకులో చోటు చేసుకున్న బంగారు నగల తాకట్టు రుణాల దుర్వినియోగంపై సంబంధిత డిప్యూటీ రీజినల్ మేనేజర్ బ్రహ్మయ్య నాగలాపురం పోలీస్ స్టేషన్లో ఫిబ్రవరి 21వ తేదీన ఫిర్యాదు చేశారన్నారు.అయితే బ్యాంకు వార్షిక తనిఖీల్లో భాగంగా ఫిబ్రవరి 10వ తేదీన రాజకమల్నాయక్ వచ్చిన అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్ ఆరవ సూర్య తేజ బ్యాంకు రాకుండా గైర్హాజరు అయ్యారన్నారు.దీంతో ఆడిటర్ ఫోన్లో సంప్రదించగా నేరం ఒప్పుకోవడంతో అవాక్కయ్యారు అన్నారు.ఈ నేపథ్యంలో దీనిపై కేసు నమోదు చేయడం జరిగింది.యూనియన్ బ్యాంకులో 3496 మంది ప్రజలకు




సంబంధించి వారి అవసరాలు నిమిత్తం తాకట్టు పెట్టి 47.67 కోట్లు రుణం పొందారన్నారు.బ్యాంకులో నగల తనఖా,భద్రపరిచే ఐరన్ సేఫ్లకు కస్టోడియన్లగా మేనేజర్గా పనిచేస్తున్న తిరైవరాజ్,అసిస్టెంట్ మేనేజర్గా పనిచేస్తున్న ఆరవ సూర్య తేజ వ్యవహరిస్తారన్నారు.అయితే బ్యాంకు మేనేజర్గా పనిచేస్తున్న తిరైవరాజ్ బాధ్యతను విస్మరించి నిర్లక్ష్యం వహించడం వల్ల దీన్ని ఆసరా చేసుకుని అసిస్టెంట్ మేనేజర్ ఆరవ సూర్య తేజ 30 మంది బంగారు నగలను (2634 గ్రాములు) బ్యాంకు నుంచి దొంగతనంగా బయటికి తీసుకెళ్లినట్టు ఆయన చెప్పారు.ఈ క్రమంలో పుత్తూరులోనే ముత్తూట్,ఐఐఎఫ్ఎల్,మన్నఉరు వంటి ఫైనాన్స్ సంస్థలు,బ్యాంక్ ఆఫ్ బరోడా, ఊతుకోట మహారాజా,వంటి బ్యాంకులు, ప్రేమలత,విగ్నేష్,సుమన్ వంటి కుదవ దుకాణాల్లో నగలను తాకట్టు పెట్టి ఒక కోటి 35 లక్షల రూపాయలు రుణం తీసుకున్నట్టు వివరించారు.ఇదేకాక 11 మంది పేర్ల పైన బంగారు నగలను యూనియన్ బ్యాంకు లోనే పదే పదే మార్చి తాకట్టు పెట్టి దాదాపు ఒక కోటి 30 లక్షల రూపాయలు అసిస్టెంట్ మేనేజర్ కొట్టేసారన్నారు.ఈ మొత్తము రెండు కోట్ల 80 లక్షల రూపాయలను ఆన్లైన్ క్యాసినో జూదంలో పోగొట్టుకున్నట్టు విచారణలో తెలియవచ్చింది అన్నారు.దీనిపై కూడా సైబర్ నిపుణులతో లోతైన విచారణ చేస్తున్నామన్నారు.బంగారు నగల తాకట్టుకు సంబంధించిన రసీదులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా బంగారు నగల రికవరీ సంబంధించి చర్యలు ఉంటుందన్నారు. సస్పెండ్ అయిన గూడూరుకు చెందిన అసిస్టెంట్ మేనేజర్ ఆరవ సూర్య తేజ 2023 మే నెలలో బెంగళూరు నుంచి నాగలాపురంకు బదిలీ అయినట్టు ఆయన పేర్కొన్నారు.అలాగే తమిళనాడు సేలంకు చెందిన బ్యాంక్ మేనేజర్ తిరైవరాజ్ పాత్ర పై కూడా విచారణ జరుపుతున్నామన్నారు. ఆన్లైన్ ఆటలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. బ్యాంక్ మేనేజర్లే ఇందులో చిక్కుకుని కేసు నమోదైన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.కాగా సస్పెండ్కు గురై అరెస్టు చేసిన అసిస్టెంట్ మేనేజర్, నిందితుడు ఆరవ సూర్య తేజను కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు.

# దుకాణానికి రైడ్ వర్తించదా?



నాగలాపురం -స్వర్ణ సాగరం, మార్చి 13:

నాగలాపురం మండలంలోని పలు మద్యం దుకాణాల పక్కన నిర్వహిస్తున్న అనుమతి లేని బార్లను గురువారం రైడ్ పేరుతో భార్లను మూసివేయాల్సిందిగా నాగలాపురం ఎక్సైజ్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.అయితే సురుటుపల్లి ప్రాంతంలో ఉన్న ఓ మద్యం దుకాణానికి పక్కనే ఓ వైసీపీ నాయకుని అనుచరుడు నిర్వహిస్తున్న బార్ మాత్రం కొనసాగుతూ ఉండటం పై పలువురు మండి పడుతున్నారు.అన్ని బార్లు మూసివేసిన..ఈ సురుటుపల్లి మద్యం దుకాణానికి పక్కన ఉన్న బార్ మాత్రం కొనసాగుతుండడంతో ఈ బార్ కి నిబంధనలు వర్తించదా? అంటూ పలువురు తెలుగు తమ్ముళ్లు మండిపడుతున్నారు.దీనిపై నాగలాపురం ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు చర్యలు తీసుకోలేకపోవడం గమనార్హం.ఈ కూటమి ప్రభుత్వంలో కూడా వైసీపీ దే హవా నడుస్తోందని పలువురు విమర్శిస్తున్నారు.

# ముస్లింల సంక్షేమం.. బొజ్జల లక్ష్యం

## శ్రీకాళహస్తి ఐటీడీపీ అధ్యక్షులు షేక్ ఖాదర్

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి



ముస్లిలం సంక్షేమం.. అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పనిచేస్తున్నారని శ్రీకాళహస్తి ఐటీడీపీ అధ్యక్షులు షేక్ ఖాదర్ తెలిపారు. ఇందుకు అసెంబ్లీలో మసీదులు, ఈద్గాలు, దర్గాలు, షాదీ మహాళ్లు, బ్రైలగ్రౌండ్ల అభివృద్ధి కోసం ప్రస్తావించడాన్ని నిదర్శనంగా పేర్కొన్నారు. గతైదేళ్ల వైసీపీ పాలనలో ముస్లింల అభివృద్ధిని విస్మరించడమే గాక కొన్ని పరిణామాలు కించపరిచేలా చేశాయన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సంక్షేమం కోసం చేస్తున్న ప్రయత్నాలతో ముస్లింల అభివృద్ధి సాధ్యమనే నమ్మకం కలిగిస్తోందని తెలిపారు. ప్రస్తుతం అభివృద్ధికి నోచుకోక దుస్థితికి చేరుకున్న మసీదులు, ఈద్గాలు, దర్గాలు, షాదీ మహాళ్లు, బ్రైలగ్రౌండ్లను అభివృద్ధి పరచడానికి అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లి అవసరమైన సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం సంతోష పెడుతోందని తెలిపారు. గతంలోనూ స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ముస్లింల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయన వారసునిగా సుధీర్ రెడ్డి కూడా ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి దృష్టి సారించడం హర్షనీయమన్నారు. పవిత్ర ఈ రంజాన్ మాసంలో ముస్లింల సంక్షేమం గురించి అసెంబ్లీలో చర్చ తీసుకు వచ్చిన ఎమ్మెల్యేగా సుధీర్ రెడ్డి నిలిచారని తెలిపారు. ఒక ముస్లింల సంక్షేమమే కాకుండా అన్నివర్గాల అభ్యున్నతికి ఎమ్మెల్యే కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

# రైతుల భూ సమస్యల పరిష్కార దిశగా.. రీసర్వే





## బోనుపల్లి గ్రామం లో ఇది వరకు జరిగిన రీసర్వే పక్రియలో దొర్లిన తప్పులను సరిచేసి పక్కగా రీసర్వే చేపట్టాలి: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

రైతుల భూ సమస్యల పరిష్కార దిశగా.. రీసర్వే పక్రియ అని బోనుపల్లి గ్రామలో ఇది వరకు జరిగిన రీసర్వే ప్రక్రియ లో దొర్లిన తప్పులను సరిచేసి పక్కాగా రీసర్వే చేపట్టడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు. గురువారం శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలం బోనుపల్లి గ్రామం లో కాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, స్థానిక రైతులు తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ బొనేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి రీసర్వే పై పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అనతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత మాసం లో రాష్ట వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అందులో ముఖ్య మంత్రి, అలాగే మంత్రులు శాసనసభ్యులు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అత్యధిక శాతం వస్తున్న సమస్యలు భూ సమస్యలే ఎక్కువగా ఉన్నాయని, ఇదివరకు జరిగిన భూ సర్వేలో దొర్లిన తప్పుల వలన గందరగోళం పరిస్థితి ఏర్పడిందని, ఆ తప్పులను సరి చేసి పక్కాగా రీసర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. రీ సర్వే, రెవెన్యూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన సమస్యలు తాసిల్దార్లు, ఆర్ ఐ లు, వీఆర్వోలు ఆర్డీవో స్థాయిలో క్షేత్రస్థాయిలో రైతులకు సంబంధించిన సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తున్నారో తెలుసుకోవడానికి ఈరోజు గ్రామానికి రావడం జరిగిందని తెలిపారు. ఈ గ్రామంలో రీ సర్వే వలన జాయింట్ ఖాతాలు, వన్ బి సమస్యలు, భాగపరిష్కారం, సాదాబైనాభి అయి సాగులో ఉన్న వారికి పట్టాలు లేకపోవడం వంటి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. కాళంగి నది వలన పంట పొలాలు మునిగోవడం జరిగిందని రైతులు తెలిపినారు అన్నారు. రోజు వారీ ప్రణాళిక తో క్షేత్రస్థాయి లో ఈ గ్రామ సమస్యలను ఏ విధంగా పరిష్కారం చూపాలో ఆర్ డి ఓ,తాసిల్దార్ ను ఆదేశించడం జరిగిందని, రైతులతో సమావేశం నిర్వహించి ఎటువంటి అవకతవకం లేని రీ సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల వలన వంట నష్టపరిహారం కూడా పొందలేకపోయారని, ధాన్య సేకరణ అవకాశం ఉన్న సంబంధిత వ్యవసాయ అధికారుల అవగాహన లోపం వలన ఈ పక్రియ జరగలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిలాద్రు మధుసూదన్ రావు ,డి ఐ రాఘవయ్య మండల సర్వేర్ హరినాథ్ , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పుస్తకపఠనం తో జ్ఞానం



## ఎస్ వీ గ్రూప్ చైర్మన్ డాక్టర్ పీ. గుణశేఖర్

కోవూరు, స్వర్ణ సాగరం, మార్చి 14:

కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్.సి.మాధవి లత, ప్రొఫెసర్.డాక్టర్.ఎన్. కృష్ణ చైతన్య, అసోసియేట్ ప్రొఫెసర్ సిహెచ్.రమాదేవి రచించిన 'ఫార్మకాలజీ ఫార్మకోగ్నోసి ప్రిన్సిపల్స్ అండ్ ప్రాక్టీస్ ' పుస్తకాన్ని కళాశాల చైర్మన్ డాక్టర్ పి.గుణశేఖర్ మరియు ప్రెసిడెంట్ డాక్టర్.శ్రీ లక్ష్మీ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో గిరీష్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్ ను పట్టించుకోండి... సీపీఎం





స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణ శివారు ప్రాంతమైన రాజీవ్ నగర్ వాసులు మౌలిక వసతుల లేమితో సతమతమవుతున్నారనీ, ప్రభుత్వం దృష్టి సారించాలని సిపిఎం ఏరియా కార్యదర్శి గంధం మణి విజ్ఞప్తి చేశారు. రాజీవ్ నగర్ లో గురువారం సిపిఎం ప్రజా చైతన్య యాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా తమ ప్రాంతంలో సీసీ రోడ్లు, మురుగు కాలవలు, వీధి దీపాలు సక్రమంగా ఏర్పాటు చేయలేదని వాపోయారు. ఇళ్లపైనే 33కేవీ విద్యుత్ తీగలు వెళుతుండడంతో నిత్యం భయాందోళనల మధ్య జీవితాలు వెల్లదీస్తున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలను ఇళ్లపై కాకుండా రోడ్డు పక్కన వెళ్లేలా చొరవ తీసుకోవాలని కోరారు. కనీసం తాగునీటి సమస్య కూడా పరిష్కరించలేని స్థాయిలో పాలక ప్రభుత్వాలు ఉన్నాయంటూ గంధం మణి మండిపడ్డారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గెడి వేణు, కుమార్, మనోహర్, సి గురవయ్య, రంగస్వామి, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# నూతన సబ్ రిజిస్టర్ కు సత్కరించిన శ్రీ అభయ వినాయక యూత్



రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 13

రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ గా గురువారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆనంద్ కుమార్ రెడ్డి ని శ్రీ అభయ వినాయక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్, ముఖ్య సలహాదారుడు డి.జూలియన్ రాజు, అసోసియేషన్ సభ్యులు దినేష్, పవన్, ధనుంజయ్, గజ, కళ్యాణ్, టైలర్ శంకర్, షణ్ముగం లు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# కొనుగోలు కేంద్రాల్లో షెడ్యూలింగ్ కోసం టోల్ ఫ్రీ నంబర్...



### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరక్టర్ పట్టాభిరామిరెడ్డి...

**కోవూరు, స్వర్ణ సాగరం, మార్చి 14:**

కొనుగోలు కేంద్రాల్లో షెడ్యూలింగ్ కోసం రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తేవడం జరిగిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తెలిపారు. మండలంలోని గండవరం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం విక్రయిస్తే మరుసటి రోజే నగదు తన ఖాతాలో జమ చేశారని, కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని రైతులు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతోమాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ రైతుల కోసం 7337359375 వాట్సాప్ నంబరు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం విక్రయించుకొనే రైతులు ముందుగా ఈ వాట్సాప్ నంబర్ కి హాయ్ సందేశం పంపితే షెడ్యూలింగ్ మెసేజ్ వస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం పట్ల రైతుల్లో అపోహలున్నాయని, తేమ శాతంలోనూ మినహాయింపులివ్వడం జరిగిందన్నారు. తేమ శాతం 17 కంటే ఎక్కువ ఉంటే అదనంగా ఉన్న ఒక్కో శాతానికి క్వింటాలుకు కిలో ధాన్యం అదనంగా తీసకోవడం జరుగుతుందన్నారు.

# పరీక్షకిట్లు వితరణ జై భీమ్ ఫౌండేషన్



**నాగలాపురం - స్వర్ణ సాగరం మార్చి 13:**

నాగలాపురం పట్టణంలోని జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి పరీక్షలు రాయబోయే 1651 విద్యార్థులుకు బెస్ట్ ఆఫ్ లక్ తెలుపుతూ విద్యార్థులకు ప్యాడ్,పెన్,స్కేల్,పెన్సిల్,షార్నర్, రబ్బర్ వంటి సామాగ్రిని అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి జనార్దన్ రాజు, మహేంద్రన్(విద్యుత్ శాఖ)విశ్రాంతి ఉపాధ్యాయుడు గుఙప్పా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జై భీమ్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ రాజ్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యకోసం ఇలాంటి ఎన్నో సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిచ్చాట్టూర్ మండల ప్రెసిడెంట్ పరంథామన్,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు,సెక్రటరీ నరేష్, ట్రెసరరీ చిరంజీవి,నాగలాపురం మండల సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాధల మధ్యలో పుట్టినరోజు వేడుకలు

**వి.కోట స్వర్ణ సాగరం మార్చి13.**



చిత్తూరు జిల్లా వి.కోట మండల వాసులు బోయకొండబిజె.లక్ష్మి తమ కుమార్తె తారణ్య పుట్టినరోజులు పిల్లలు మధ్యలో జరుపుకోవాలని ఆశాభావం తోపుట్టిన రోజును ఎ1 ఫౌండేషన్ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల పిల్లలకు చాక్లెట్స్ మరియు అన్నదానం అందచేశారు. తారణ్యకుమ రియు వాళ్ళ కుటుంబ సభ్యులకు మా ట్రస్ట్ తరఫున ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎ1 ఫౌండేషన్ స్టేట్ జాయింట్ సెక్రటరీ జిక్రియ(సలీమ్ అహ్మద్),చిత్తూరు జిల్లా జాయింట్ సెక్రటరీ నాగరాజు జేమ్స్, మరియు కుటుంబ సభ్యులు,ఆదర్శ పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది..

# కూర్మయిపల్లి వంట మహిళకు ఘనముగా సన్మానం



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 13**

బంగారుపాళ్యం మండలంలోని కూర్మాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఆవరణములో గురువారం ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి ఆధ్వర్యంలో నాణ్యమైన వంట అందిస్తున్న భువనేశ్వర్ కి ఘనముగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలను తన పిల్లలాగా చూసుకొని వారికి నాణ్యమైన భోజనం అందించిన సందర్భంగా పిల్లలు తల్లిదండ్రులు పిల్లలకు తోడు లేడుగా ఉండి వారికి ఇస్తున్న నాణ్యమైన భోజనాన్ని అందించినందుకు సంతోషముగా ఉందని పాఠశాల ఉపాధ్యాయులు రమణారెడ్డి తెలిపారు. కూర్మాయిపల్లి పాఠశాలను అన్ని విధాల ఆదుకుని అభివృద్ధి పథంలో నడిపించుతారని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలను పిల్లలకు అందించే విధంగా ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులు అందరూ కలిసిమెలిసి పిల్లలతో ఆనందాలతో సంతోషముగా పంచుకుంటానని ఉపాధ్యాయులు రమారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రఘుపతి నాయుడు.మల్లేశ్వర్ రెడ్డి. సీఆర్పీ సతీష,గ్రామసు_లు ఆనంద రెడ్డి.వినోదు. పలువురు పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న వడ్డెరలకు న్యాయం చేయండి

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చి 13**



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర వడ్డెర సంఘ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవర్ల మురళి మాట్లాడుతూ.రాష్ట్రంలో వడ్డెరలు 30 లక్షల జనాభా కలిగి ఉన్నామని, 100% లో 70 శాతం మంది తెలుగుదేశం పార్టీని నమ్ముకుని ఉన్నామని, విద్య ఉపాధిలో వెనుకబడి ఉన్న తమకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.ఎస్టీ జాబితాలో చేరిస్తే తమ కులస్తులకు ఎంతో న్యాయం జరుగుతుందని, అదే ప్రక్క రాష్ట్రం కర్ణాటకలో వడ్డెరలను ఎస్సీ జాబితాలో చేర్చడం జరిగిందని.కర్ణాటక రాష్ట్రంలో వడ్డెరలు 8 మంది ఎమ్మెల్యేలు కలిగి ఉన్నారని, ఐఏఎస్ లు ఐపీఎస్ లు కలిగి ఉన్నారని, ఆంధ్ర రాష్ట్రంలో బిసి ఏ గా గుర్తింపు కలిగి ఉన్నామని తెలిపారు.గత ప్రభుత్వం 2019 : 2024 మధ్య జగన్మోహన్ రెడ్డి వడ్డెరలను ఎస్సీ జాబితాలో చేరుస్తామని చెప్పి వడ్డెర అభివృద్ధి కోసం 500 కోట్లు మంజూరు చేస్తామని మాట తప్పిన ప్రభుత్వంగా మాకు ఏమీ చేయకపోవడం మా దురదృష్టంగా మేము భావిస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు.కూటమి ప్రభుత్వం దీనిపై ఆలోచించి, గత 2014 – 19వ సంవత్సరం మధ్య బీసీలకు ఫెడరేషన్ ద్వారా 132 కోట్లు కేటాయించి అందులో రెండు లక్షల రూపాయలు ఒక సభ్యునికి లోన్ మంజూరు చేస్తే, ఒక లక్ష రూపాయలు సబ్సిడీ కేటాయించిన ఘనత నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీకి దక్కిందని. వడ్డెరలను ఎస్టిలో చేర్చుట కొరకు గతంలో తెలుగుదేశం పార్టీ సత్యపాల్ కమిటీ వేసి 173 జారీ చేసిన ఘనత చంద్రబాబు నాయుడు కు దక్కుతుందని, కులవృత్తులలో వడ్డెరలకు మించిన కులం లేదని కష్టపడి పని చేసే కులం వడ్డెర కులం అని ఆయన తెలిపారు.ఆలయ నిర్మాణాలు చేపట్టింది వడ్డెర కులమని, బావుల తవ్వకాలు, చెక్ డ్యామ్ నిర్మాణాలు, మట్టి పనులు, రాతిపనులు, భవన నిర్మాణాలు చెప్పుకుంటూ పోతే ప్రతి పనికి వడ్డెరల కష్టం ఎంతో ఉందని.1999వ సంవత్సరంలో ఆదరణ పథకం ద్వారా ముందు చూపుతో తెలుగుదేశం పార్టీ పనిముట్ల ద్వారా వడ్డెరలను ఎంతగానో ఆదుకుందని ఆయన తెలిపారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆలోచించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇవ్వగలం అధినేత నారా లోకేష్, మంత్రులు మా బాధలను గుర్తించి ఎమ్మెల్యేలుగా గాని,ఎమ్మెల్సీలుగా రాజ్యసభకు పంపే విధంగా మా వడ్డెరలపై దృష్టి సారించి మాకు తగు న్యాయం చేయాలని కోరారు.జిల్లా వడ్డెర సంఘ అధ్యక్షులు రవి మాట్లాడుతూ,తమ పూతలపట్టు నియోజవర్గంలో కాణిపాకం దేవస్థానం ఉన్న, రాష్ట్రంలో ఎంతో గుర్తింపు ఉన్న కాణిపాకంలో కూడా తమ వడ్డెర కులమునకు సముచిత న్యాయం జరగలేదని,ఇకపైన కూటమి ప్రభుత్వం ఆలోచించి కాణిపాకం దేవస్థానంలో తమకు డైరెక్టర్లుగా ఆయన స్థానం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘ సంఘం అధ్యక్షులు దేవర్ల మురళి, జిల్లా అధ్యక్షులు రవి, మండల అధ్యక్షులు అశోక్, మండల నాయకులు సురేష్ ఆనంద్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# నలంద విద్యాసంస్థల ద్వారా యువత కు సువర్ణ అవకాశం



### ఆధ్యాపకులు – రాజు గణేష్,

**వి.కోట స్వర్ణ సాగరం మార్చి 13.**

చిత్తూరు జిల్లా వి.కోట పట్టణంలోని నలంద విద్యాసంస్థల అధినేత సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నేటి యువతకు మంచి సువర్ణ అవకాశం అందిస్తున్నట్లు కళాశాల అధ్యాపకులు రాజు గణేష్ గురువారం రోజున బంగ్లావురు మరియు పాముగానిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా తెలియజేశారు.అందులో భాగంగా రాబోవు పబ్లిక్ పరీక్షలలో మొదటి మూడు స్థానాలలో మార్కులు వచ్చిన విద్యార్థులకు కళాశాల నందు పీజు రాయితీ ఉంటుందని తెలియజేస్తూ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చదువుకున్నటువంటి పదవ తరగతి విద్యార్థుల అభివృద్ధి దృష్ట్యా ఆలోచించి వారికి అవసరమగు డాక్యుమెంట్ ఫైల్స్ మరియు ప్రతిభా పురస్కారాలను అందజేశారు.రాజు గణేష్ మాట్లాడుతూ జీవితంలో పాఠశాల విద్యా అన్నది చాలా ముఖ్యమైనదని అలాంటి పాఠశాల విద్యను విద్యార్థులు సరైన మార్గంలో సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంగ్లా ఊరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ప్రమీల,పాము గాని పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పెద్దపులి గంగమ్మ పూజ కార్యక్రమం



**వి.కోట స్వర్ణసాగరం మార్చి 13:**

చిత్తూరు జిల్లా వి.కోట మండల పరిధిలోని గుమ్మిరెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు అంగరంగ వైభవంగా అమ్మవారి విగ్రహాన్ని పంచాయతీలోని ఏడు గ్రామాలలో ఉన్నటువంటి దేవాలయంలో విశేష పూజలు చేసి గుమిరెడ్డిపల్లిలో నిర్మించుచున్న శ్రీ పెద్దపులి గంగమ్మ దేవాలయం దగ్గరికి ఊరేగింపుగా తీసుకొచ్చారు.గురువారం ఉదయం పట్టణంలోని శ్రీదుర్గామాత ఆలయం వద్ద మొదటి పూజలందుకున్న గంగమ్మ తల్లి బైసుకుప్పం, ఎర్నపల్లి ,పాతూరు , పాముగనిపల్లి, కొత్తచిన్నేపల్లి ,వేణుగోపాలపురం మీదుగా గుమ్మిరెడ్డిపల్లికి చేరుకుంది. గ్రామాల్లోని భక్తాదులు అడుగడుగునా అమ్మవారికి మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పురుషోత్తం చౌదరితో పాటు గ్రామ పెద్దలు ,ఎస్ ఆర్ మోహన్ రెడ్డి ,నారాయణ రాజు,జయరామరాజు , రత్నంరాజు ,మునిరత్నంరాజు ,శ్రీనివాసులు రెడ్డి ,నారాయణరెడ్డి, వెంకటరమణ ,జయరాం రెడ్డి,రూప్ కుమార్ రాజు ,భరత్ ,శంకర్ రెడ్డి,రామరాజు ,ఎస్ ఆర్ కుమార్ రాజు, నాగభూషణం రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, భాస్కర్ రెడ్డి శ్యామ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి ,జగన్నాథ్ రెడ్డి, ఎల్ శ్రీనివాసులు రెడ్డి ,ఉదయ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ చరిత్రలో కవియత్రి మొల్లకువిశిష్ట స్థానం

### జయంతి సందర్భంగా నివాళులర్పించిన మాజీ మంత్రి కాకాణి

**నెల్లూరు స్వర్ణ సాగరం మార్చి 13**



భారతదేశ చరిత్రలో మొదటి మహిళా కవయిత్రిగామొల్లమాంబకు విశిష్ట స్థానం ఉన్నట్లు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు .మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూతెలుగు భాష ఔన్నత్యాన్ని పెంచేందుకు తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ఏర్పాటుకుమాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేసినట్లుతెలిపారు మొల్లమాంబ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# కవయిత్రి మెల్లమాంబ జయంతి వేడుకలు



**అమరాపురం స్వర్ణ సాగరం మార్చి 13**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు కవయిత్రి మెల్లమాంబ జయంతి వేడుకల సందర్భంగా ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో గురువారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎ ఓ ఆరాధ్య ,ఈఓఆర్డి నాగముని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కవిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కడపజిల్లాలో జన్మించిన ఆమె మల్ల రామాయణం తదితర అనేక రచనలను చేసి ప్రఖ్యాతిగాంచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జాతీయ ఉపాధి హామీ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కె ఎస్ ఆర్ టి సి ల అతివేగాన్ని తగ్గించి ప్రమాదాలు నివారించండి

### మడకశిర మండలంలో తరచూ జరుగుతున్న కె ఎస్ ఆర్ టి సి బస్సు ప్రమాదాలు

### జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనపల్లి నరసింహమూర్తి

**మడకశిర స్వర్ణ సాగరం మార్చి 13**



కె ఎస్ ఆర్ టి సి బస్సుల అతివేగంగా ప్రయాణం చేయడం వలన మడకశిర ప్రాంతంలో ఎక్కువ ప్రమాదాలు చోట చేసుకుంటున్నాయి. పలువురు ఈ ప్రమాదాల కారణంగా ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. బెంగళూరు నుండి వయా మడకశిర మీదుగా పావగడ వెళ్లే కె ఎస్ ఆర్ టి సి బస్సులు వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. మూడు రోజుల క్రితం తడకపల్లి హైవేలో కె ఎస్ ఆర్ టి సి ఢీకొనడంతో శివప్ప అనే వ్యక్తికి తీవ్రగాయలై బెంగళూరులో చికిత్సలు పొందుతున్నారు అలాగే రెండు నెలల క్రితం గౌడనహల్లి గ్రామానికి చెందిన కురుబ నారాయణప్ప ఉకడం రంగాపురం దగ్గర కేఎస్ఆర్టిసి ఢీకొనడంతో బెంగళూరు నందు చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగినది.కె ఎస్ ఆర్ టి సి బస్సు ప్రమాదాలపై ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా శాఖ వారు కర్ణాటక రోడ్డు రవాణా శాఖ అధికారులు సమన్వయంతో చర్చించి కె ఎస్ ఆర్ టి సి బస్సు వేగాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటే కొంతవరకు ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుంది అదేవిధంగా డ్రైవర్లను కూడా అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా మడకశిర మండలానికి ప్రవేశించిన సమయంలో కె ఎస్ ఆర్ టి సి బస్సు డ్రైవర్లు పట్టణము గ్రామాలు దాటే వరకు అప్రమత్తంగా నడపాల్సిన అవసరమే ఎంతైనా ఉంది ఇప్పటికైనా ఈరోజు రాష్ట్రస్థాయి అధికారులు చర్యలు తీసుకొని ఈ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనపల్లి నరసింహమూర్తి అధికారులను కోరారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# బడుగుమాకులపల్లి వారపు సంత బహిరంగ వేలము

## కెనమాకులపల్లి గ్రామపంచాయతీకి రూ 26,60,000లక్షల ఆదాయం

శాంతిపురం స్వర్ణసాగరం

శాంతిపురం మండల పరిధిలోని కెనమాకులపల్లి పంచాయితీ కెనమాకులపల్లిగ్రామ సచివాలయం నందు పంచాయతీ కార్యదర్శి జి అశ్వత్ నారాయణ ఈవో బిఆర్ రవి నాయక్ ఎంపీడీవో ఈ ఆర్ కుమార్ స్థానిక కెనమాకులపల్లి సర్పంచ్ ఏవి జయరాంఅధ్యక్షతన బహిరంగ వేలం నిర్వహించారు ఈ వేలంలో మొదటగా పశువులు గాను 11.15000 శ్రీనివాసులు అంగళ్లకు గాను ఈ సుబ్రహ్మణ్యం 480000 ప్రైవేటు వాహనాలు కి గాను గణేష530000 గొర్రెలు కోళ్ల కు గాను గీతమ్మ535000 కూయడమైనది ఈ వేలం పాటలో కెనమాకులపల్లి పంచాయతీకి వచ్చిన డబ్బులు మొత్తం 2660000 రూపాయలు ఆదాయం స్థానిక సర్పంచ్ ఏవి జయరాం మాట్లాడుతూ ఈ బహిరంగ వేలంలో కూసుకున్న వ్యక్తులుకట్టిన డిపాజిట్ రెండు లక్షలు పొగ మిగిలిన మొత్తం వారం రోజుల్లో చెల్లించాల్సిందిగా కోరడమైనది అదేవిధంగా గేటు వసూల్లో అధికారులు నిర్దేశించిన రేట్లకు మించి వసూలు చేయకూడదని ఒకవేళ ఎవరైనా ఎక్కువ రేట్లు వసూళ్లు చేసినచో కఠిన చర్యలు తప్పవని వారి లైసెన్స రద్దు చేస్తామనిహెచ్చరించారు పశువులకు 40 రూపాయలు గొర్రెలకు 25 రూపాయలు కోళ్లకు 15 రూపాయలు ఆటోలకి 40 రూపాయలు లారీలకు 75 రూపాయలు స్థానిక ఆటోలకు ఒక సంవత్సరానికి 200 రూపాయలు నిర్ణయించడం అయినది ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వార్డ్ నెంబర్లుటిడిపి నాయకులు పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు



# పంచాయతీ తీర్మానం లేకుండా చేసే పనులపై న్యాయస్థానంలో ఫిర్యాదు.

పెళ్లకూరు స్వర్ణ సాగరం మార్చి 13.

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేయాలని, అలాకాకుండా చేపట్టే పనులపై ఆయా శాఖల అధికారులపై న్యాయస్థానంలో ఫిర్యాదు చేస్తున్నట్లు సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి వెల్లడించారు. గురువారం చిల్లకూరు గ్రామ సచివాలయంలో పంచాయితీ పాలకవర్గ సభ్యులు సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయితీ పాలకవర్గం తీర్మానం లేకుండా ఉపాధి హామీ పథకం కింద చేసే పనులను గుర్తింపు ఉండదని, అలా చేపట్టే పనుల విషయమై న్యాయస్థానంలో ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన వివరించారు. అధికారం అడ్డం పెట్టుకుని కొందరు కూటమి నాయకులు ఉపాధి హామీ పథకం కింద చేసే పనులకు నిధులు రద్దు చేసేలా కోర్టులో రిట్టు వేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో పంచాయతీ తీర్మానం లేకుండా గ్రామంలోని కూటమి నాయకులకు అప్పగించిన సిమెంట్ రోడ్డు పనుల విషయమై కోర్టు ఉత్తర్వులను తపాలా ద్వారా ఎంపీడీవో ప్రమీలరానికి అందజేసినట్లు చెప్పారు. ప్రజా సౌకర్యార్థం నిర్మించాల్సిన సిమెంట్ రోడ్ల పనులను కూటమి నాయకులు జేబులు నింపుకునేలా పనులు అప్పగించడం పంచాయతీరాజ్ చట్టం ప్రకారం నేరమన్నారు. పిఓపిఆర్డి విజయలక్ష్మి వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో ప్రమీల రాణి పంచాయతీరాజ్ చట్టాలను కాలరాస్తూ కూటమి నాయకులకు పనులు అప్పగించి ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఇక్కడ అధికారులు తీరుపై కోర్టులో రిట్ వేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంకయ్య, సురేష్, నాగార్జున, సుజాత, వాణి, అల్లమ్మ, పంచాయతీ కార్యదర్శి సూర్యా పాల్గొన్నారు.




# పశువులకు గాలికుంటు వ్యాధి సోకుండా టీకాలు వేయాలి




గుడిపాల స్వర్ణ సాగరం మార్చి 13

గాలి కుంటు వ్యాధి టీకాలు నాలుగు నెలలు దూడల నుంచి అన్ని పశువులకు వేయాలి..వైరస్ వ్యాప్తి చెందకుండా చూసుకోవాలి.మండల స్థాయిలో టీకాలు వేసే కార్యక్రమం విజయ వంతం చేయాలి.పశువుల లో వచ్చే గాలి కుంటు వ్యాధి వ్యాప్తి చెంద కుండా వేసే టీకా మండల స్థాయిలో వేయడం జరుగుతుంది,అందరూ తమ తమ పశువులకు వ్యాక్సిన్ వేయించాలి .కేంద్ర ప్రభుత్వ సహాయంతో గాలి కుంటు వ్యాధి టీకా కార్యక్రమాన్ని గుడిపాల మండలం లో తుమ్మలవారిపల్లి,,తుమ్మలవారిపల్లి హరిజనవాడ,అనుపు st కాలని,VC కండిగ లొ వ్యాక్సిన్ ను ప్రారంభించారు. ఎట్టి పరిస్థితుల లోనూ పశువులకు ఎటువంటి వ్యాధులు రాకుండా చూసుకోవాలని అదేవిధంగా మార్చి ఏప్రిల్ నెలలో వచ్చి తీవ్రం అయ్యే గాలికుంటు వ్యాధి వల్ల ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉందని అటువంటి ప్రమాదం రాకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని ఈ ఏడాది కూడా అదే విధంగా రావడం జరిగిందని అన్నారు. అందరూ పాడి రైతులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని గుడిపాల లైవ్‌స్టాక్ అదికారి డి.హాషీమ్ అన్నారు.

# ఎర్ర చెరువు పల్లె గ్రామంలో ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఘనంగా కళ్యాణోత్సవం



పూతలపట్టు స్వర్ణ సాగరం మార్చి 13

పూతలపట్టు మండలం ఎర్ర చెరువుపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కళ్యాణం ఉత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగినది ఈ కళ్యాణోత్సవానికి బంగారుపాళ్యం ఎర్ర చెరువుపల్లి పాటూరు మదనపల్లి కొత్తకోట గ్రామస్తులే కాక జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు పాల్గొన్న వారికి ప్రసాదాలు పంచామృతాలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై గ్రామ పంచాయతీ ప్రజలకు అవగాహన కార్యక్రమం



## మన గ్రామ పరిశుభ్రత మన ఆరోగ్యం

స్వర్ణసాగరం, ఐరాల మార్చి 13

ఐరాల మండలం మన గ్రామ పరిశుభ్రత మన ఆరోగ్యం పంచాయతీ కార్యదర్శి శ్యామల. కామినాయనపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై పంచాయతీ కార్యదర్శి శ్యామల ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది తో కలిసి గ్రామాలలో రోడ్లపై ,బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకూడదని, పేడ దిబ్బలను జనావాసాలకు దూరంగా వేసుకోవాలని, రోజువారీ వ్యర్థాలను తడి చెత్త,పొడి చెత్త గా వేరు చేసి పంచాయతీ వాహనములు వచ్చినపుడు ఇవ్వవలసింది గా తద్వారా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం (ఎస్ డబ్ల్యు పి సి ) ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేసి మళ్ళీ దానిని రైతులకు అమ్మి చెత్త నుంచి సంపద సృష్టించడానికి వీలు అవుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ రికార్డులు సక్రమంగా నిర్వహించాలి డిపిఓ సుధాకర్ రావు

## రికార్డులను పరిశీలిస్తున్న డిపిఓ సుధాకర్ రావు

స్వర్ణసాగరం, కాణిపాకం, మార్చి 13



గ్రామ పంచాయతీ లోని అన్ని రకాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలి అని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు తెలిపారు. ఆయన గురువారం ఉదయం ఐరాల మండలంలోని కాణిపాకం గ్రామ పంచాయతీ, పొలకల గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని గ్రామ పంచాయతీ లలో క్రమబద్ధంగా రిజిస్టర్ ల నిర్వహణ చేసేలా పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ. ఓ పీయార్డి కుసుమ కుమారి, పొలకల పంచాయతీ సెక్రటరీ చిరంజీవి, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# అవగాహన"ఆర్థిక అక్షరాస్యులుగాఎదగాలి"



## శ్రీనివాసరావు, బాజీఅవార్డు స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం

బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణసాగరం మార్చి 13

మండలంలోని కట్టుబడి పాలెం గ్రామంలో ఆర్.బి.ఐ నిర్వహణలో అవార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖాతాదారులకు వివిధ ఆర్థిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి శ్రీనివాసరావుమాట్లాడుతూ బ్యాంక్ ద్వారా అమలవుతున్న వివిధ సేవింగ్స్ ఖాతాలపై ఖాతాదారులు అవగాహన కలిగి ఉండాలని సూచించారుప్రధానంగా ప్రస్తుతం సైబర్ నేరాల కారణంగాపలువురు నష్టపోవడాన్ని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ నామినేషన్ విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు, తమ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఖాతాదారులను చైతన్య పరుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ ఎఫ్ ఎల్ సి రవిశంకర్ బ్యాంక్ ల కార్యాకలాపాలు వివిధ పథకాలు మొదలైన విషయాలను గణాంకాలతో వివరించారు. సంస్థ ప్రతినిధి బాజీ తన సందేశంలో సైబర్ నేరాల ను అరికట్టడంలో అవగాహన అవసరమన్నారుఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ నిర్మల పంచాయితీ కార్యదర్శి శ్వేత వార్డు సభ్యులు నాగరాజు గ్రామస్తులుసురేష్ ప్రసాద్ రవీంద్రగ్రామస్తులు ఖాతాదారులు పాల్గొన్నారు

# రైతుల పండించిన పంటకు ఈ పంట నమోదు తప్పనిసరి.



గుడిపాల స్వర్ణ సాగరం మార్చి 13

గుడిపాల రైతులు రబీ సీజన్లో పండించిన పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారిని మాధవి అన్నారు గురువారం మండలంలోని పానాటూరు రైతుసేవ కేంద్రంలో రబి 2024–25 ఈ పంట సామాజిక తనిఖీ గ్రామసభ జరిగింది. రబీ సీజన్లో సాగుచేసిన అన్ని పంటలను ఈ పంట యాప్ నందు నమోదు చేసి, రైతు ఈ కేవైసీ పూర్తి చేసిన ముసాయిదా జాబితా రైతుపేరు, తండ్రిపేరు, బుకింగ్ ఐడి, ఆధార్ నెంబరు, సెల్ నెంబరు, పంట పేరు, పంట రకము, నీటి ఆధారము, సాగు పద్ధతి, పంటసరళి, విత్తిన తేదీ, వివరాలను అధికారులు రైతు వారీగా చదివి వినిపించారు అనంతరం ఈ పంట సామాజిక తనిఖీ ముసాయిదా జాబితాను రైతుసేవ కేంద్రంలో ప్రదర్శించడంతో. ఈ జాబితాలో ఏదైనా మార్పులు చేర్పులు ఉంటే రైతులు అర్జీ రూపంలో తెలియజేస్తే, సవరణలు చేసి తుది జాబితాను తయారు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లవి మధుసూదన్ రెడ్డి గారు, మండల వ్యవసాయ అధికారి మాధవి వి.ఏ.ఏ తులసిరా%శ్% రెడ్డి. వి.ఆర్.ఓ జస్వంత్ కుమార్ గ్రామ రైతులు, పాల్గొన్నారు.

# ముమ్మరంగా సిసి రోడ్లు



స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి మార్చ్ 13:-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం టిఎన్ కుప్పం గ్రామంలో బి చంద్రప్ప ఇంటిదగ్గర నుండి గే పెరుమాలప్ప ఇంటి దగ్గరకు సిమెంటు రోడ్డు మరమ్మత్తులు ముమ్మరంగా జరుగుతున్న సిమెంటు రోడ్డు చేపట్టడం అయినది పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బైరెడ్డిపల్లి మండల టిడిపి ప్రెసిడెంట్ కిషోర్ గౌడ్ ద్వారా టీఎన్ కుప్పం ఎస్సీ కాలనీ యందు సిమెంట్ మరమ్మతులు ముమ్మరంగా జరుగుతున్న టి ఎన్ కుప్పం శేష గౌడు కే శ్రీనివాసులు ఎస్సీ కాలనీలో అందర్నీ తిరుపతి చెందే విధంగా పనిచేసుకుంటూ పోతుండడంతో ఎస్సీ కాలనీ ప్రజలు చాలా సంతోషంతో తృప్తి చెందుతున్నారు.

# ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించిన ఎం.జీ. రెడ్డి

రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 13



టిడిపి యువనేత, వార్డు సభ్యుడు, ఎన్ ఎస్ ఏ ఐ వైస్ చైర్మన్–రేణిగుంట ఎం జి రెడ్డి ఆధ్వర్యంలో రేణిగుంట గ్రామపంచాయతీ ఆవరణ లో ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్వహించే ఉచిత హెూమియోపతి వైద్యం శిబిరాన్ని నిర్వహించారు. దీర్ఘకాలిక రోగులకు ఉచిత వైద్యం మరియు మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక రెడ్డి మరియు వారి బృందం పాల్గొన్నారు.

# వెలగని వీధి దీపాలు "అంధకారంలో వెంగంపల్లె"



**తవణంపల్లె స్వర్ణసాగరం మార్చ్-13:**

మండలంలోని వెంగంపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని వెంగంపల్లె, అత్తిమాకులపల్లె, హరిజనవాడ, అరుంధతి వాడ, యానాది కాలనీ, వడ్డివాని చెరువు గ్రామాల్లో వీధి దీపాలు వెలగక పోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. సాయంత్రం సమయంలో పాడి రైతులు పాల కేంద్రాలకు పాలు పోయడానికి రావాలంటే టార్చ్ లైట్లు వినియోగించల్సిన దుస్థితి నెలకొంది. అటవీ ప్రాంతం కావడంతో వేసవిలో ఆరుబయట నిద్రించాలాంటే ఏ సమయంలో ఏ ప్రమాదం ముంచుకు వస్తుందోనని పరిసర గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు. అధికారులు స్పందించి వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కనిగిరి మోడలస్కూల్ లో చేర్పించండి



**కనిగిరి స్వర్ణ సాగరం మార్చి 13**

కనిగిరి మోడల్ స్కూల్లో ఐదో తరగతి పూర్తి అవుతున్న విద్యార్థిని విద్యార్థులను కనిగిరి మోడల్ స్కూల్ చేర్పించేందుకు ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ చేయించి పరీక్ష రాసేందుకు ప్రోత్సహించాలని కనిగిరిలోని శివనగర్ కాలనీ రాజీవ్ నగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల్ని కలిసి కనిగిరి మోడల్ స్కూల్ పాంప్లెట్లు ను ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ విద్యాపరంగా ఆటలు ఆంగ్ల బోధన ఆహ్లాదకరమైన వాతావరణం హాస్టల్ వసతి కలిగి ఉంటాయని కనుక విద్యార్థులను మోడల్ స్కూల్ నందు చేర్పించాలని ఆయన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కోరారు మా పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రావీణ్యత పొంది ఉంటారని ఆయన తెలిపారు.

# ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్ల నిరసన




**స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి**

ఉన్నఫలంగా తమ రోజువారీ వేతనాన్ని రూ. 1200కు కుదించడంతో శ్రీకాళహస్తి ఆర్టీసీ లో పనిచేస్తున్న ఆన్ కాల్ డ్యూటీ డ్రైవర్లు గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట నిరసనకు దిగారు. తమకిస్తున్న రూ.1600 కు బదులు రూ. 1200 ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. రోజువారీ వేతనాన్ని యధావిధిగా కొనసాగించకపోతే విధులకు హాజరుకాబోమని హెచ్చరించారు. శ్రీకాళహస్తి నుంచి తిరుపతికి 10 నిమిషాల సమయం ఆదా అయిందేమో కానీ, మా పని గంటలు మాత్రం యధావిధిగా ఉన్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పనులు పూర్తయ్యాయనీ, తిరుపతికి వెళ్లే సమయం తగ్గిందనీ, తమ రోజువారి వేతనంలో కోత పెట్టొద్దంటూ విజ్ఞప్తి చేశారు. అనంతరం నిధులనుంచి వాక్ అవుట్ చేశారు.

# "విద్యార్థులు -సమాజం -సమరసత అంశాలపై" 'సెమినార్

**కొడవలూరు స్వర్ణ సాగరం మార్చి 13**

జిల్లా సామాజిక సమర సత వేదిక ఆధ్వర్యంలో మండలం లోని చంద్రశేఖరపురం ఏకలవ్య రెసిడెన్షియల్ కాలేజీ నందు లివిద్యార్థులు- సమాజం - సమరసతలి అనే అంశం మీద గురువారం సెమినార్ నిర్వహించారు . ఈ సమావేశంలో సమరసతా వేదిక జిల్లా మహిళా ప్రముఖ్ అన్నం భవానమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భారత దేశంలో ఏకలవ్యుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అయిన, వివేకానందుడై న అందరూ భరతమాత బిడ్డలే ఈ దేశ వారసత్వ సంపద అందరికి సమానమే కులమతాలకి అతీతంగా అందరూ ఈ దేశం కోసం ఈ దేశ సౌభాగ్యం కోసం అందరూ ఏకతాటిపై జీవించాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు . ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉన్నది జాతి ఐక్యత కోసం జాతి ఉన్నత కోసం ఎంతోమంది తమ తమ ప్రాణాలను బలిదానం చేసినారని వారి స్ఫూర్తితో అందరం కలిసి ఈ సమరసతతో ముందుకు పోవాలని సమరసత వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోడూరు సత్యం తెలియ జేసినారు మన జిల్లాలో వెన్నెల కంటి రాఘవయ్య, పోనక కనకమ్మ, ఏనుగు పట్టాభిరామిరెడ్డి, పొట్టి శ్రీరాములు, సుంకు చంగలరాయ శ్రేష్టి ఇంకా మహానుభావులు అందరూ జిల్లా సమరసత కోసం పనిచేయున్నారు వారిస్ఫూర్తితో ముందుకు పోవలసిన అవసరం ఉన్నది అని తెలియజేసినారు, విద్యార్థుల చేత దేశభక్తి నాయకుల పేర్లు వారు ఏ విధంగా దేశభక్తిని చాటినారు అని కొన్ని ప్రశ్నల ద్వారా సమాధానాలు రాబ ట్టినారు. కార్యక్రమం అనంతరం సొంతగా బెల్లంతో తయారుచేసిన లడ్డులు పౌర్ణిమ



సందర్భంగా విద్యార్థులందరికీ పంచి పెట్టడం జరిగినది.పై కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ విష్ణు ప్రియ , మోవిడి శ్రీనివాసులు అన్నం భవానమ్మ , వణమ్మ, జ్యోత్స్న, నిరోషా, ప్రసన్న, రాష్ట్ర విద్యార్థి ప్రముఖ్ గోళ్ళ కేశవులు 24 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, 250 విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మడకం యాకోబు పై దాడి చేసిన కన్నాపురం రేంజర్ శివరామకృష్ణ. సబ్ డి ఎఫ్ ఓ వెంకటసుబ్బయ్యను

**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. విధులు నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలి ఆదివాసి గిరిజన సంఘం ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్**

**జంగారెడ్డిగూడెం మార్చి 13, (స్వర్ణ సాగరం ) :**

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామ కృష్ణ. గిరిజన జిల్లా నాయకులు కూరం సత్యనారాయణ మాట్లాడుతూ బుట్టాయిగూడెం మండలం గొల్లపూడి గ్రామానికి చెందిన మడకం యాకోబు గత ప్రభుత్వం అటవీ హక్కుల చట్ట 2006 ప్రకారం 4 ఎకరాలు పోడు భూమికి పట్టా ఇవ్వటం జరిగింది ' సదరు భూమిలో ఉన్న కలపను తీయటానికి దొర మామిడి గ్రామానికి చెందిన గార్డు లాల్ అడగగా 50వేలు కట్టండి అనుమతులు ఇస్తామని చెప్పటంతో ఆన్ రిజర్డు భూమికి అనుమతులు కోసం 50,000 రూపాయలను కట్టడం జరిగింది తన పట్టా భూముల్లో ఉన్న కలుపును తీసి బయటికి తోలే క్రమంలో కన్నా పురం అధికారులు రావటంతో జరిగిందని. అనుమతులు ఉన్న ప్పటికీ అధికారులు ఎందుకు ఆపుతున్నారని విషయం తెల ుసుకుందామని కన్నాపురం రిజర్వ్ ఆఫీస్ కు వెళ్లిన మడకం యాకోబును కన్నాపురం రేంజరు సభ డి ఎఫ్ ఓ విచక్షం హితంగా కొట్టడం కొట్టటమే కాకుండా కులం పేరుతో దూషిస్తూ మాట్లాడారని అనుమతులు ఉన్నప్పుడు కూడా విచక్షణా రహితంగా కొట్టడం



స్పృహ తప్పి పోవటంతో బు ట్టాయిగూడెం హాస్పటల్ కి తీసుకురావడం జరిగింది బుట్టాయిగూడెం హాస్పటల్ నుంచి జంగారెడ్డిగూడెం రెఫర్ చేయడంతో వైద్యం పొందుతూ ఉన్నారు. ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యం చేయటమే కాకుండా దాడి చేసి గిరిజనులకి స్పృహ కోల్పోయే విధంగా దాడి చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని గిరిజన సంఘం మరియు గిరిజన ఆదివాసి సంఘ నాయకులు డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతావని అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలోని ఆదివాసి గిరిజన సంఘ నాయకులు పోలోజు నాగేశ్వరావు సోయం శ్రీను మరియు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# అమ్మ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం





**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి**

ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా తొట్టంబేడు మండలంలోని శివనాధపురం లో ఉన్న అమ్మ ఆశ్రమంలో అమ్మలకు శ్రీకాళహస్తి పట్టణంలోని ల్యాబ్ టెక్నీషియన్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. షుగర్, బీపీ, హిమోగ్లోబిన్ టెస్టులు నిర్వహించారు. మొక్కలు నాటిన అనంతరం అమ్మలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. శ్రీకాళహస్తి పట్టణ ల్యాబ్ టెక్నీషియన్ సయ్యద్ షాకీర్ అలీ, ఉపాధ్యక్షులు హరీష్ భాష ల్యాబ్ టెక్నీషియన్ సభ్యులు పాల్గొన్నారు.

# మా కుల వృత్తిని మేమె చేసుకొనే విధంగా మమల్ని రక్షించి,



**మా కుల వృత్తి ని కడుపు కొడుతూ కొన్ని కార్పొరేట్ షాపులు రావడంతో మా జీవనం కోల్పోయాము.**

**దాదాపు 100 కుటుంబాలు రోడ్డుమీద పడే పరిస్థితి వచ్చింది.**

**ఇతర కులాల వారు నాయుడుపేట లో షాపులు పెట్టడం మాకు పనులు లేకుండా పోయాయి.**

**మా జీవనోపాధికి అడ్డంకి కలిగిస్తున్న ఇతర కులాల కార్పొరేట్ షాపులులని తొలగించే విధం గ చర్యలు తీసుకోవాలి.**

**నాయిబ్రాహ్మణ 100 షాప్ ల వారు మనవి.**

**నాయి బ్రాహ్మణుల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినుకొండ ధనంజయ.వినుకొండ ఆనందు ల మనవి.**

**నాయుడుపేట.**

మా కుల వృత్తిని మేమె చేసుకొనే విధంగా మమల్ని రక్షించి,మా జీవనోపాధికి అడ్డంకి కలిగిస్తున్న ఇతర కులాల కార్పొరేట్ షాపులులని తొలగించే విధం గ చర్యలు తీసుకోవాలి. గురువారం నాయుడుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ తో కలిసి సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కి నాయుడుపేట నాయి బ్రాహణ సేవ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము నాయుడుపేటలో టౌన్ లో 60 బార్బర్ షాపులు చుట్టుప్రక్కల 40 బార్బర్ షాపులు దాదాపు 100 బార్బర్ షాపులు నడుపుతున్నాము మా కులవృత్తి నమ్ముకొని ఈ షాపులుని నడుపుకుంటూ జీవనం గడుపుకుంటున్నాము. గత రెండు సంవత్సరములు నుండి మా కుల వృత్తి ని కడుపు కొడుతూ కొన్ని కార్పొరేట్ షాపులు అనగా ఇతర కులాల వారు నాయుడుపేట లో పెట్టడం జరిగింది. ఆషాపులు పెట్టినప్పుడునుండి మాకు షాపులుపనులు లేకుండా మా జీవనం కోల్పోయాము దాదాపు 100 కుటుంబాలు రోడ్డుమీద పడే పరిస్థితి వచ్చింది. మా యందు దయవుంచి మా కుల వృత్తిని మేమె చేసుకునేవిధంగా మమల్ని రక్షించి, మా జీవనోపాధికి అడ్డంకి కలిగిస్తున్న ఇతర కులాల కార్పొరేట్ షాపులులని తొలగించే విధం గ చర్యలు తీసుకోవాలని మా నాయిబ్రాహ్మణ 100 షాప్ ల వారు మనవి చేసుకుంటున్నాము మమల్ని రక్షించాలని మనవి చేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలోనాయి బ్రాహ్మణ సాధికార కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినుకొండ ధనంజయ. వినుకొండ ఆనందు. పాకాని గోపి. కందుకూరి మునికృష్ణ.ముని. శివ.నరేష్. బాలాజీ. రాజా.సాయి.కిషోర్.శీను. వినోద్.శ్రీనివాసులు. పాల్యపు సత్య. చెంచయ్య.చరణ్. కస్తూరి. ముని చంద్ర. ప్రసాద్ తదితరులు పాల్గొని విన్నవించుకున్నారు.

# అల్లు అర్జున్ - అట్లీ.. సినిమా ఎలా ఉండబోతోందంటే?



శ్రియా శరణ్ తన తాజా ఇన్‌స్టాగ్రామ్ స్నాప్‌షాట్‌లలో అందాలను ఆరబోసింది





ఇటీవల కాలంలో పాన్ ఇండియా సినిమాల స్థాయి పూర్తిగా మారిపోయింది. ఇక మామూలు మాస్ కమర్షియల్ సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం కష్టమవుతోంది. భారీ బడ్జెట్, విభిన్న కథ, ఊహించని మేకింగ్ స్టైల్ తప్పకుండ ఉండాలి. ముఖ్యంగా దర్శకులు ఇప్పుడు కథకు తగ్గట్లుగా కొత్త ప్రపంచాన్ని సృష్టించేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. అదే రూట్లో మరో కాంబినేషన్ కూడా రెడీ అవుతోంది. రాజమౌళి 'బాహుబలి' కోసం మహిష్మతిని సృష్టించాడని, ప్రశాంత్ నీల్ 'కేజీఎఫ్' లో గోల్డ్ ఫీల్డ్ మాఫియాను చూపించాడని, అదే ట్రెండ్ సలార్, దేవర సినిమాల వరకూ కొనసాగింది. ఇప్పుడు ఇదే తరహాలో అల్లు అర్జున్ – అట్లీ సినిమా కూడా రూపొందబోతోందనే టాక్ ఫిల్మ్ నగర్‌లో వినిపిస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను జూన్ లో లాంచ్ చేసి, 2026 ఆగస్ట్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అంటే, ఈ సినిమా షూటింగ్ కోసం ఏడాది సమయం వెచ్చించబోతున్నారు. చూస్తుంటే అట్లీ ఇప్పటి వరకు చేసిన సినిమాలకు పూర్తిగా భిన్నంగా ఉండేలా, విభిన్నమైన స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. పక్కా కమర్షియల్ మేకర్‌గా పేరు తెచ్చుకున్న అట్లీ, ఈసారి తన మార్క్ స్టైల్‌ను 'కేజీఎఫ్' లేదా 'దేవర' తరహాలో మాస్ లెవెల్‌కు తీసుకెళ్లబోతున్నట్లు తెలుస్తోంది. 'జవాన్'తో బాలీవుడ్‌ను శాసించిన అట్లీ, ఇప్పుడు టాలీవుడ్‌లో మునుపెన్నడూ లేని స్కేల్‌లో సినిమా చేయాలని పట్టుదలగా ఉన్నట్లు సమాచారం. ఈ సినిమా గురించి బయటకు వస్తున్న అప్‌డేట్ ప్రకారం, ఒక కొత్త ప్రపంచాన్ని సెటప్ చేసేలా కథను డిజైన్ చేసినట్లు సమాచారం. కథలో కొత్త వాతావరణాన్ని రూపొందించేందుకు గ్రాండ్ సెట్స్, హైటెక్ విజువల్స్, యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో అట్లీ సినిమాను ప్లాన్ చేస్తున్నట్లు టాక్. బన్నీ కోసం హై ఇంటెన్సిటీ క్యారెక్టర్ డిజైన్ చేయడం మాత్రమే కాకుండా, స్టైల్, లుక్ పరంగా కూడా కొత్తగా కనిపించేలా ఫుల్ మేకోవర్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా సినిమా కావడం వల్ల, ఇందులో తమిళ, హిందీ పరిశ్రమల నుండి సీనియర్ నటులను తీసుకోవడానికి కూడా స్క్రిప్ట్ రీ డిజైన్ జరుగుతోందని సమాచారం. ఇప్పుడు బన్నీ – అట్లీ కాంబినేషన్ కూడా అదే తరహాలో ప్రేక్షకులను ఊహించని దిశగా తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఫ్యూచరిస్టిక్ యాక్షన్ డ్రామా, ఒక రివోల్యూషనరీ కథ, పీరియాడిక్ యాక్షన్ డ్రామా అనే మూడు ప్రధాన కథాంశాలతో ఈ సినిమా ఉండొచ్చని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ఈ సినిమా కోసం బడ్జెట్ పరంగా కూడా భారీ స్థాయిలో ఖర్చు చేయబోతున్నట్లు టాక్. బన్నీ క్రేజ్, అట్లీ ట్రాక్ రికార్డ్‌ను బట్టి ఈ సినిమా 400–500 కోట్ల బడ్జెట్‌తో రూపొందించే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే 'పుష్ప 2'తో బన్నీ మార్కెట్ 1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించే స్థాయికి వెళ్లింది. దీంతో, ఈ సినిమా తర్వాత ఇంకో మెట్టు పైకి వెళ్లేలా బన్నీ ప్లాన్ చేస్తున్నాడు. ఈ లెవెల్‌లో సినిమాకు హైప్ క్రియేట్ చేయాలంటే, కేవలం స్టోరీ, యాక్షన్ మాత్రమే కాకుండా, అట్లీ ప్రత్యేకమైన మాస్ కమర్షియల్ ట్రీట్మెంట్ కూడా ఉండాలి. మరి అట్లీ ప్లానింగ్ ఏ లెవెల్లో ఉంటుందో చూడాలి.



దేవియాని శర్మ యొక్క తాజా లుక్ సింప్లిసిటీ శక్తివంతమైనదని రుజువు చేస్తుంది

# రాజా సాబ్ ఆడియన్స్‌కు రేర్ ఎక్స్ పీరియన్స్?



రెబల్ స్టార్ ప్రభాస్ మారుతి కాంబినేషన్ లో వస్తున్న సినిమా రాజా సాబ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. థ్రిల్లర్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లానింగ్ అంతా ఒక రేంజ్ లో ఉంది. ఐతే స్టార్ సినిమాల్లో థ్రిల్లర్ జోనర్ సినిమాలు చాలా అరుదు. అందులోనూ ప్రభాస్ లాంటి స్టార్ తో ఇలాంటి అటెంప్ట్ నెవర్ బిఫోర్ అని చెప్పొచ్చు. ఇప్పటివరకు రాజా సాబ్ సినిమా నుంచి కేవలం ప్రభాస్ ఎంట్రీ తో పాటు మోషన్ పోస్టర్ మాత్రమే వచ్చాయి. సినిమా నుంచి టీజర్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఐతే రాజా సాబ్ సినిమా నుంచి లేటెస్ట్ గా వస్తున్న టాక్ ఏంటంటే ఇది ఆడియన్స్ కు ఒక రేర్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని అంటున్నారు. రెగ్యులర్ థ్రిల్లర్ కథలు, సినిమాలకు భిన్నంగా ఈ సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. థ్రిల్లర్ సినిమా అనగానే భయ పెట్టడం నవ్వించడం ఉంటాయి ఐతే ఈ సినిమాలో ఆ రెండిటితో పాటు ఆడియన్స్ కు ఒక కొత్త ఎక్స్ పీరియన్స్ కూడా ఫీల్ అయ్యే ఛాన్స్ ఉంటుందట. పాన్ ఇండియాలో భారీ క్రేజ్ ఉన్న ప్రభాస్ ఇలాంటి కథను ఎంపిక చేసుకోవడమే పెద్ద సాహసం అనిపించేలా ఈ సినిమా ఉంటుందని తెలుస్తుంది. సినిమాను అసలైతే ఈ సమ్మర్ కి తీసుకు రావాలని అనుకున్నారు కానీ కుదరలేదు. ప్రభాస్ రాజా సాబ్ రిలీజ్ కన్ ఫ్యూజన్ కొనసాగుతూనే ఉంది. సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు ఉన్నాయని మేకర్స్ ఊరిస్తున్నారు తప్ప సినిమా నుంచి ఎలాంటి ప్రమోషనల్ కంటెంట్ రిలీజ్ చేయట్లేదు. ఈ విషయంలో ఫ్యాన్స్ డిజప్పాయింటెడ్ గా ఉన్నారు. రాజా సాబ్ సెప్టెంబర్ రిలీజ్ అని కొందరు అంటుంటే దసరా బరిలో దిగుతుందని కొందరు చెబుతున్నారు. మరి ఈ సినిమా ఏ రేంజ్ లో ఆడియన్స్ ని అలరిస్తుందో చూడాలి. రాజా సాబ్ తో పాటుగా ప్రభాస్ హను రాఘవపూడి డైరెక్షన్ లో ఫౌజీ (వర్కింగ్ టైటిల్) ని కూడా షూటింగ్ చేస్తున్నాడు. రాజా సాబ్ ఈ ఇయర్ రిలీజ్ అవుతుందని తెలుస్తుండగా ఫౌజీని నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.